VISALAANDHRA VIJAYAWADA Phone No. 576

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం A 193

# విశాలాంధ్ర

706117

సంపుటి 7 • విజయవాడ మంగళవారం ఆశ్వయుజం 15-1880 [అక్టోబరు 7-1958] • సంచిక 198

### నంబియార్ నిరాహారదీక్ష కొనసాగింపు

మద్రాసు, అక్టోబరు 6

దక్షిణమండల కైల్యోద్యోగుల సంఘపు అధ్యక్షుడు శ్రీ ఆనందన్ నంబియార్ నిరాహారదీక్ష నేడు అయిదవ రోజులోకి అడుగిడింది. ఆయన నేడు పత్రికలవారితో మాట్లాడుతూ గుర్తింపు పొందిన యూనియన్ తన్న సౌకర్యాలన్నీ తమకు కావాలని కోరడంలేదనీ, కనీసం కార్మికుల కోర్కెలను డివిజనల్, జనరల్ మేనేజర్ల స్థాయిలో వారికి వివరించే హక్కుమాత్రం తమ సంఘానికిస్తే చాలునని అన్నారు.

### రేడియోధార్మిక గుణానికి విరుగుడు: రష్యన్ శాస్త్రజ్ఞుల కృషి

లండన్, అక్టోబరు 6

రేడియో ధార్మికతకు మనుష్య శరీరంలో కలిగే విశాలాలను విరుగుడును సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

# క్విమోయ్ దీవులపై ఫిరంగికాల్పులు వారంరోజులు నిలుపుదల

## నవచైనా రక్షణమంత్రి పెంగ్-టే-హువాయి ప్రకటన

### చైనా సౌహార్దంపట్ల ఐరాస వర్గాల హర్షం

హాంకాంగ్, అక్టోబరు 6

క్విమోయ్, మట్సు మున్నగు కోస్తా దీవుల్లోని చాంగ్ ముగా సైనిక స్థావరాలపై నవచైనా కురిపిస్తున్న గుండ్లవర్షాన్ని ఒక వారంరోజుల వరకూ అపుచేసినట్లు నవచైనా రక్షణమంత్రి పెంగ్-టె-హువాయ్ ప్రకటించారు.

మానవ కారుణ్యాదృష్ట్యా ఈ చర్య తైకొన్నామని ఆయన చెప్పారు.

స్థానిక కాలమానం ప్రకారం నేడు ఒంటిగంటకు ఈ ప్రకటన వెలువడింది. కోస్తాదీవులపై నవచైనా వారు అగ్నివర్షం మొదలుపెట్టి ఇప్పటికి ఆరువారాలయింది.

ఈ వారంరోజుల్లోను చాంగ్ ముగావారు ఈ కోస్తా దీవులకు కావలసిన సంబారాల సన్నింటిని దేరవేసుకొన వచ్చునని కాగా వారికి అమెరికావారు అంగరక్షకులుగా మాత్రం ఉండరాదని పెంగ్-టెహువాయ్ చెప్పారన్నారు.

సరుగ్యను శాంతియుతంగా పరిష్కరించు కోవడంకోసం తైవాన్‌తో సంప్రతింపులకు తాము సిద్ధంగా వున్నామని పెంగ్ టెహువాయ్ తిరిగి మరోమారు సూచించారు.

ఆగస్టు 23 వ తేదీనుంచి క్విమోయ్ మట్సు మున్నగు కోస్తాదీవులపై ప్రతినిత్యం గుండ్లవర్షం కురుస్తూనే వుంది. ఈ దీవుల్లో ఇప్పుడు ప్రజాపర సంబారాలకు కరువు ఏర్పడ్డది.

పెంగ్ టెహువాయ్ ఈ ప్రకటనను తైవాన్‌లోని సోదర దేశభక్తుల నుద్దేశించి చేశారు.

శాంతియుత పరిష్కార సాధనకోసం సంప్రతింపులు జరగాలని తాము కోరుకున్నట్లు వారి కాయన తెలియపరిచారు.

ఈ సంప్రతింపులు మన ఉభయులమధ్యా ఇప్పటికి 30 సంవత్సరాలుగా సాగుతున్నాయి. ఆ సంప్రతింపులింకా ముగిసిపోలేదు, అని ఆయన తైవాన్ వారి నుద్దేశించి చెప్పారు.

### ఐరాస వర్గాల హర్షం

ఐరాస, అక్టోబరు 6

వారం రోజులపరకు కోస్తా దీవులపై అన్నివర్షాన్ని ఆపుదేస్తున్నామని నవచైనా రక్షణమంత్రి చేసిన ప్రకటనకు ఇక్కడి ఐరాస వర్గాలవారు ముఖ్యంగా తటస్థరాజ్యాల ప్రతినిధులు చాలా హర్షిస్తున్నారని పి.టి.ఐ. ప్రత్యేక విలేఖరి రాస్తున్నారు.

క్విమోయ్ సమస్యపై అమెరికా చూపిన సరళత్వానికి సౌహార్దపూర్వకంగా చైనా స్పందించిన ప్రతిచర్య ఇది అని అంటున్నారు. ఈ చర్య వాస్తవాధీనరేఖపై సత్వరి భావం చేస్తుందనికూడా ఈ వర్గాల వారంటున్నారు.

చైనావారిలో కలుపుగోలుతనం అపారంగా వుందని భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ అనేక పర్యాయాలు స్పష్టంగా చెప్పారు. కోస్తాదీవులు చైనా భూభాగంలో అంతర్భాగం అన్న ప్రధాన సమస్యను అంగీకరించిన మీద ఉద్రిక్తత నివారణకు ఎట్టి చర్య తైకొన్నా దానికి చైనావారు సముచితరీతిని ఉపక్రమించుకలరని భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ చెపుతూనే వస్తున్నది. భారతదేశం వాదనను ఇప్పటి చైనాచర్య బలపరుస్తున్నది. చైనావారు చూపిన ఈ సౌహార్దానికి అమెరికావారుకూడా తగు విధంగా తమ సద్భావాన్ని ప్రకటించగలరని తటస్థవర్గాలవారు భావిస్తున్నారు.

### కలిచేడు గని యజమానుల పేచీలు

నూజివీడు, అక్టోబరు 6

కలిచేడు సీతారామ చైతన్యని కార్మికులు సంఘం సమ్మెను విరమించి నేటి ఉదయం పనుల్లో ప్రవేశించడానికి వచ్చారు. కాని సమ్మెలో పాల్గొన్న కార్మికులను పనిలోకి తీసుకొనడానికి గనియజమానులు నిరాకరించారు. గేట్లు మూసివేశారు. కార్మికులు గైట్ కూర్చున్నారు. (వి. వి.)

### ఆస్ట్రేలియా సమాచార మంత్రి

వైరో, అక్టోబరు 6

స్వతంత్ర ఆస్ట్రేలియా సమాచార మంత్రి మహమ్మద్ ఖాదీర్ నేడు న్యూయార్కుకు బయలుదేరారు. ఐరాసలో ఆస్ట్రేలియా సభ్యుడై జరిగే చర్చలో ఆయన పాల్గొంటారు.

### మరికొన్ని స్పుత్నిక్‌లు

#### రష్యన్ శాస్త్రజ్ఞుని వెల్లడి

వాషింగ్టన్, అక్టోబరు 6

సోవియట్ యూనియన్ ఈ సంవత్సరం మరికొన్ని స్పుత్నిక్‌లను అంతరిక్షంలోకి వదలనుందని ప్రముఖ సోవియట్ శాస్త్రవేత్త డా. అలెగ్జాండ్రోవ్ నేడిక్కడ ఒక విలేకరి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఇంకా కొద్ది గోజుల్లోనే మానవుణ్ణి మోసికొనే స్పుత్నిక్‌ను కూడా అంతరిక్షంలోకి వదలుతామని, అది భూప్రదక్షిణం చేస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇది ఎప్పుడు సాధ్యమవుతుందో యిప్పుడే చెప్పలేనన్నారు.

యంత్రమనుల కోర్కెలు అన్న సమస్యపై కేమర్ల్ క్రాఫ్ట్ కాన్ఫరెన్సు వారిచే ప్రచురిత మైన కార్యక్రమం ఎందర్భంలో మాస్కోలోని అమెరికా విద్యార్థులు వేసిన ప్రశ్నలకు సమాధానంగా డాక్టర్ అలెగ్జాండ్రోవ్ పై విధంగా చెప్పారు. అలెగ్జాండ్రోవ్ సోవియట్ శాస్త్ర విజ్ఞానపరిషత్ సభ్యులు.

ఉపగ్రహంతో మానవుడు తిరిగి భూమిమీద జారిపడడం ఎలాగా అన్న సమస్యపై సోవియట్ శాస్త్రవేత్తలంతా నేడు కృషి సల్పుతున్నారని, ఈ సమస్య త్వరలోనే పరిష్కారమయే అవకాశాలున్నాయని ఆయన తెలియజేశారు.

### అమృతసర్ తీర్మానాన్ని తిరిగి మార్చే ప్రసక్తే లేదు

#### కొన్ని పత్రికల కట్టు కథలను ఖండిస్తూ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ప్రకటన

శుక్రవారం, అక్టోబరు 5

అమృతసర్ తీర్మానాన్ని తిరిగి మార్చే ప్రసక్తి ఎంతమాత్రం లేదనీ, చర్చనీయాంశాలలో అసలు ఈ సమస్య లేనేలేదనీ ఇక్కడ జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం సందర్భంలో పార్టీ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

కేంద్ర సెక్రటేరియట్ సభ్యులలో ఒకరైన ఈ ప్రతినిధి పత్రికల వారితో మాట్లాడుతూ యిలా అన్నారు:

"పార్టీ ప్రధాన లక్ష్యాలలో ప్రజాస్వామ్యం ఒకటని నిర్వచించిన అమృతసర్ మహాసభ తీర్మానాన్ని ఈ సమావేశంలో పునఃపరిశీలించవచ్చునని కొన్ని పత్రికలు ప్రచురించినట్లుగా తెలిసింది. ఈ సమావేశంలో అసలు ఆ ప్రసక్తే లేదు. ఇది జాతీయ సమితి చర్చనీయాంశాలలో కాస్త కీలకాంశంగా ఉన్నట్లు ఆ పత్రికలలో ప్రచురించారు. చర్చనీయాంశాలలో ఇది లేనే లేదు."

### తైవాన్‌కు మిసిలీ విమానాలు

తైవాన్, అక్టోబరు 5

తైవాన్ నగరాలను, సైనిక కేంద్రాలను రక్షించేందుకుగాను మిసోరీలో అమెరికాకు చెందిన మిసిలీ విమానాలు కేటాయించడం జరిగింది. ఈ విమానాన్ని ఇక్కడి అమెరికా (తైవాన్) రక్షణశాఖవారు ప్రకటించారు.

తూర్పు ఆసియా ప్రాంతానికు అమెరికా మిసిలీలను పంపడం ఇదే ప్రథమం.

### క్విమోయ్ దీవులపై అమెరికా దాడిచేస్తే రష్యా తప్పక ఎదుర్కొంటుంది

#### వెనుకటి ప్రకటనలకు ఐసెన్‌హోవర్ వికృతార్థాలు కల్పిస్తున్నాడని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, అక్టోబరు 6

తైవాన్‌పై సోవియట్ చేసిన ప్రకటనలకు ఐసెన్‌హోవర్ ఉద్దేశపూర్వకంగా వికృతార్థాలు కల్పిస్తున్నాడని సోవియటు ప్రధాని క్రుశ్చేవ్ నేడు విమర్శించారు. చైనాపై అమెరికా గగన దాడిచేస్తే చైనాకు అవసరమైన సహాయం అంతా సోవియట్ చేస్తుందని క్రుశ్చేవ్ మరొకసారి స్పష్టం చేశారు.

నేడు సోవియట్ అధికార వార్తా సంస్థ 'టాస్' జరిపిన గోష్ఠిలో అక్టోబర్ 1 న అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చేసిన పత్రికా ప్రకటనపై మాట్లాడుతూ ప్రధాని క్రుశ్చేవ్ పై విధంగా అన్నారు

"తైవాన్‌లో జరుగుతున్న ఘటనలు అంతర్యుద్ధంలో భాగం కావని మా అభిప్రాయం. కాని అవి అంతర్యుద్ధంలో భాగమనిఎంచితే అందులో జోక్యం కల్పించుకుంటానని రష్యా ఎందుకు ప్రకటించాలి" అని అక్టోబరు 1 న ఐసెన్‌హోవర్ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఇందుకు సమాధానంగా క్రుశ్చేవ్ యిలా అన్నారు:

సోవియట్ చేసిన ప్రకటనలకు ఐసెన్‌హోవర్ పూర్తిగా వక్రంగా చిత్రించి అపార్థాలు కల్పించారు. ఎంత అక్రమంగా, ఎంతటి గర్వంతో సోవియట్ దృష్టిధాన్ని మసిపూసి మారేడు కాయ చేస్తున్నారో మాస్కో ఎవరైనా ఆశ్చర్యం కల్గకమానదు

"అమెరికా నాయకులు ఇటువంటి అసమీక్షిత ఎత్తుగడలకు దిగుతారని నే నెన్నడూ తలచనేలేదు.

తాగాశంకర జెట్టీ నాయకులుగా వుంటారు

ప్రస్తుతం మాస్కోలో వున్నట్టి డాక్టర్ శివపుల లక్ష్మణరావు ఈ సమాచారాన్ని తమకు "విశాలాంధ్ర" పత్రిక ప్రత్యేక విలేఖరి హామీ కాబోతున్నారు.

తైవాన్ జలసంధి ప్రాంతంలోని పరిస్థితిని గూర్చి మా ప్రకటన అంతరార్థమేమిటో, దాని అభిప్రాయమేమిటో అధ్యక్షులు ఐసెన్‌హోవర్ సంపూర్ణంగా అర్థంచేసుకున్నారనే యిప్పటికీ భావిస్తున్నాను.

"సోవియట్ ప్రకటనను గూర్చి అపార్థాలతో కూడుకున్న యిటువంటి ప్రచారాన్నే యింకా కొనసాగించినట్లయితే, అమెరికా నాయకులకు శాంతి ప్రయోజనాలకన్నా అంతర్జాతీయ ఉద్రిక్తతను హెచ్చించడమంటేనూ, మరో యుద్ధానికి సన్నద్ధం కావడమంటేనూ ఆసక్తి వున్నట్లు మరింత రుజువవుతుంది.

"సోవియట్ దృష్టిధాన్ని గూర్చి యిట్టి అపసవ్యపు ప్రకటనలనుగాని, అపార్థాలకు దారితీసే వక్రభాష్యాలు చేయడంవల్లగాని అమెరికా నాయకులు ఆశించే ఫలితాలు లభించవన్న సంగతి గుర్తుంచుకోవాలి"

#### సోవియట్ ప్రకటన అర్థం

ప్రధాని క్రుశ్చేవ్ సోవియట్ ప్రభుత్వ ప్రకటన సారాంశాన్ని వివరిస్తూ యింకా యిలా అన్నారు: "సోవియట్ చేసిన ప్రకటన చాల స్పష్టంగావుంది. అందులో మెలికలేమీలేవు. చైనా ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా అమెరికా యుద్ధానికి తలపడితే సోవియట్ తన మిత్ర దేశమైన చైనాకు సంపూర్ణ సహాయం చేస్తుంది. ఈ విషయంలో చైనా ప్రజారిపబ్లిక్ మీద జరిగేదాడి

(మిగతా 2 వ పేజీలో)

### సికింద్రాబాద్‌లో తైవాన్ దినం

హైదరాబాద్, అక్టోబరు 6

సికింద్రాబాద్ మిలిటరీ స్టేషన్ రాజధానిలో తైవాన్ దిన సందర్భంలో నేడు పెద్ద బహిరంగ సభ జరిగింది. సికింద్రాబాద్ నగర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. పాండురంగారావు అధ్యక్షత వహించారు. కార్మికసభ ప్రతిపత్తి గాయకుడు శ్రీ మంతరయ్యగారు ఆ సభలో ప్రసంగిస్తూ చైనా ప్రజలు ఎలా పోరాడుతూ తమ దేశాన్ని విముక్తి చేసుకొన్నారో వివరించారు.

గోవా విమోచనంలో ఎలాంటి అంతర్యుద్ధమూ లేదనీ, తరతరాల కోస్తాదీవులతోకూడా చైనాలో అలాంటి అంతర్యుద్ధాలేవీ లేవని ఆయన అన్నారు

చైనాప్రాంతాలైన ఈ దీవుల నుంచి అమెరికాసేనలు వైదొలగాలనీ వీటిని తమకు తోచినరీతిగా విముక్తి చేసుకొనే హక్కు నవచైనాకు కలదనీ ఆయన చెప్పారు.

చైనాప్రజలు స్వాతంత్ర్యాన్ని సాధించి ఈ తొమ్మిదిసంవత్సరాలలో భూసంస్కరణలను ఎలా అమలు జరిపారో ఆయన వివరించారు. కంటులలో, పరిశ్రమలలో ఖనిజాల్లో వారెంతెంత అధికోత్పత్తి సాధించారోకూడా విపులంగా వివరించారు.

తూర్పు ఆసియాలో యుద్ధాన్ని రేపడానికి అమెరికావారు చేస్తున్న కుట్రలను చైనావారంతా ప్రతిఘటిస్తున్నారన్నారు.

శ్రీ ఆళ్వారు స్వామిగారుకూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

(వి. వి)

### ఈ యేడాదిలో కాంగ్రెసుకు తాతా ఉక్కుకంపెనీ వారిచే 75వేల రూపాయల విరాళం

జమషెడ్‌పూర్, అక్టోబరు 5

ఉక్కు కంపెనీవారు టీ.హెచ్.ఆర్ ప్రకారం కాంగ్రెసు కమిటీకి పారితోషికాలూ, ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి యాభైవేల రూపాయలు మొత్తం 75 వేల రూపాయల విరాళాన్ని ఈ యేడాదిలో యిచ్చారు.

కంపెనీకి వచ్చిన ఆదాయాన్నుండి "రాజకీయపార్టీలకు విరాళా"లన్న పద్దుక్రిందనే ఈ విరాళం యివ్వబడింది.

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు యివ్వడానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే.

క్రిందటి సంవత్సరం ఎన్నికల కాలంలో తాతాకంపెనీవారు కాంగ్రెసుకు 10 లక్షల 80 వేల రూపాయలు విరాళం యిచ్చింది. ఈ విషయం 1957-58 సంవత్సరానికి వెలువడిన కంపెనీ నివేదికలో ఉదహరించబడింది

(వి. వి)

### ఆసియా, ఆఫ్రికా రచయితలమహాసభ

#### తాష్కంట్‌కు భారత ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

ఆసియా - ఆఫ్రికా రచయితల మహాసభలో పాల్గొనేందుకుగాను భారతీయ ప్రతినిధివర్గ సభ్యులు నిన్నరాత్రి తాష్కంట్‌కు బయలుదేరి వెళ్ళారు.

మహాసభ అక్టోబరు ఏడునుండి 11 వ తేదీ వరకూ జరుగుతుంది.

భారతదేశం తరపున 30 మంది ప్రతినిధులు ఆ మహాసభకు వెళ్ళడానికి సన్నాహక కమిటీ ఎన్నికచేసింది. ఈ ప్రతినిధులలో భారత దేశానికి చెందిన అన్ని భాషలువారువున్నారు.

నిన్న బయలుదేరి వెళ్లిన వారిలో శ్రీయుతులు తాగాశంకర జెట్టీ, ముల్క్‌రాజ్ ఆనంద్, పి. వై. దేశపాండే, సుమితకుమార్ చటర్జీ (బెంగాలీ రచయితల సంఘపు అధ్యక్షుడు) పండిత్ రాహుల్ సాంకృత్యాయన, సజ్జాద్ జహీర్, జి. కరిసింగ్ చేరి వున్నారు.

భారత ప్రతినిధి వర్గానికి శ్రీ తాగాశంకర జెట్టీ నాయకులుగా వుంటారు.

### నవంబరునుంచి కొత్త వేతనాలు?

#### శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి వివరణ

హైదరాబాదు, అక్టోబరు 6

కేరళాల సంఘం సిఫారసులు బహుశా నవంబరు 1 నుంచీ అంటే విశాలాంధ్ర అవతరణ దినోత్సవం నుంచీ అమల్లోకి రావచ్చునని ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నిన్న ప్రదర్శన మైదానంలో పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

వేతనాలసంఘంవారి సిఫారసుల వల్ల ప్రభుత్వానికంత ఖర్చు అయేది ఇంకా నికరంగా తేల్చలేదని బహుశా అది రెండు కోట్లమేరకు వుండవచ్చునని ఆయన అన్నారు.

ఇప్పుడు ప్రభుత్వోద్యోగులకు దాదాపు అయిదువందల రకాల స్కేళ్లున్నాయనీ, వీటిని సాధ్యమైనంతవరకు తక్కువచేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు.

సాంకేతిక నిపుణులకు హెచ్చు జీతాలు యివ్వనున్నట్లు ఆయన చెప్పారు.

స్థానిక సంస్థల సిబ్బందికి కూడా తమ సిఫారసులవల్ల తగు లాభం వుండగలదని ఆయన తెలియజేశారు.

ఈ వేతనాల సంఘానికి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారే అధ్యక్షులన్న సంగతి పాఠకులకు విదితమే.

### లెబనాన్‌నుంచి అమెరికా సేనల తిరుగుముఖం

బీరూట్, అక్టోబరు 6

లెబనాన్‌నుంచి వేయిమంది అమెరికా సైనికులు నేడు ఇంటిముఖం పట్టారు. నీరాపోర్టు ద్వారా లెబనాన్‌లో 5905 మంది అమెరికా సైనికులున్నారు.



విశాలాంధ్ర
మంగళవారం 7-10-58
శకమాన ఆశ్వయుజం 15-1880

## మరొక అవకాశం

క్విమోయ్, మట్సుదీవుల లోని కొమింటాంగ్ సైనిక స్థావరాలపై ఆగస్టు 23 వ తేదీ నుండి తరచుగా సేలు సాగిస్తున్న కాల్పులను ఒకవారం రోజుల పాటు ఆపివేయడానికి చైనా ప్రభుత్వం నిశ్చయించింది. చైనా రక్షణమంత్రి పెంగ్ తే హువాయ్ ఈవిషయాన్ని ప్రకటిస్తూ, ఈ దీవులలోని సోదర చైనీస్ ప్రజల ఆహార పదార్థాల సప్లయికి అవాంతరం కాకూడదనే దృష్టితో, క్విమోయ్ మట్సు దీవుల సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకుగాను తాత్కాలికంగా నిర్ణయానికి వచ్చామన్నారు.

యుద్ధ విరమణ జరిగినట్లయితే, క్విమోయ్, మట్సు దీవులలోని కొమింటాంగ్ సేనలను ఖాళీ చేయించటానికి తాము సిద్ధమేనని ఇటీవల ప్రకటనలు చేస్తున్న అమెరికా మాటలకేమైనా విలువఉంటే, వెంటనే వారు అందుకునూనుకోవలసి ఉంటుంది.

చైనా తీరానికి 4 మైళ్ళ దూరంలో ఉన్న క్విమోయ్, మట్సుదీవులు అమెరికా కీలుబొమ్మ చాంగ్ అధీనంలో ఉండటమే నేటి ఉద్రిక్తత కంతకూ మూలం.

ఈ దీవులను పునాదిగా చేసుకుని అమోయ్ తదితర చైనా నగరాలపై వ్యాపారానికి కొమింటాంగ్ సైనికులు ఆటంకాలు కల్పించసాగారు. ఆదీవులలోని తమ సైనిక బలగాలను అదే పనిగా పెంచుకోసాగారు.

తన సరిహద్దులకు ఏర్పడుతున్న ఈ ప్రమాదాన్ని ఏ స్వతంత్ర ప్రభుత్వమూ చూస్తూ ఊరుకోలేదు కనుకనే చైనా ప్రభుత్వం తన తీరం నుండి గుళ్ళవర్షం కురిపించి ఈ దీవులలో విదేశీ సైనిక బలగాల కేంద్రీకరణను అటకాయించటం ప్రారంభించింది.

అంతటితో దూరప్రాచ్యంలో ఉద్రిక్తత ఏర్పడ్డట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటనలు చేసింది. తన నౌకాబలాన్ని తైవాన్ సముద్రజలాలకు తరలించింది. తైవాన్ నుండి క్విమోయ్‌కు ఆయుధాలు చేరవేస్తున్న కొమింటాంగ్ నౌకలకు, విమాన రక్షణ ఇవ్వసాగింది. చైనా భూభాగాన్ని ఆదేవనిగా అమెరికా విమానాలు అతిక్రమించసాగాయి.

చైనా ప్రభుత్వం అమెరికా కవ్వింపు చర్యలను పదేపదే ఖండించింది. క్విమోయ్, మట్సు దీవులు మాత్రమేగాక, తైవాన్ సహితం చైనాలో అంతర్భాగమేనని స్పష్టం చేసింది ఈ ప్రాంతాలను విముక్తిచేయటానికి తమకు అవసరమని తోచిన పద్ధతులన్నిటినీ అవలంబించే హక్కు కలదని, అమెరికా బెదరింపులకు చైనాప్రజలు భయపడరని తెలియచేసింది.

చైనాపై గనుక అమెరికా దాడి చేస్తే, సోవియట్ రష్యా చైనా రక్షణకు పూర్తి సహాయం చేస్తుందని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ పెక్కుతడవలు స్పష్టంచేశారు. దూరప్రాచ్యంలో యుద్ధమే ప్రారంభమైతే అది స్థానికయుద్ధంగానే పరిమితం గాదని, మూడవ ప్రపంచ యుద్ధంగా పరిణమించగలదని అమెరికాను హెచ్చరించారు.

అమెరికాకు మిత్రదేశాలైన బ్రిటన్, కెనడాలు అమెరికా చర్య దుస్సాహసమని మండలించాయి. జీవచ్ఛవమైన చాంగ్ కై షేక్‌ను కాపాడే పాకుతో చైనాతో యుద్ధానికి దిగటం ఆత్మవినాశకరమని అమెరికా ప్రజలు క్రమంగా గుర్తించసాగారు. ఐసెన్‌హోవర్ - డుల్లెస్‌ల యుద్ధ విధానాలను విమర్శిస్తూ అమెరికన్ పౌరులు ప్రభుత్వానికి సందలాది ఉత్తరాలు వ్రాశారు.

సోవియట్ హెచ్చరిక, చైనా ప్రజల దృఢసంకల్పం, మిత్రరాజ్యాల మండలింపు, అమెరికన్ ప్రజల యుద్ధభీతి - వీటన్నిటి ఫలితంగా ఐసెన్‌హోవర్ డుల్లెస్‌ల ధోరణిలో కొంతమార్పు గాకతప్పింది కాదు. 'యుద్ధవిరమణ జరిగిన పిమ్మట క్విమోయ్ మట్సు దీవులలో కొమింటాంగ్ సేవలను వెంచటం తెలివితక్కువే' కాగలదని ఇటీవల డుల్లెస్ ప్రకటించారు. 'కేవలం క్విమోయ్ మట్సూ దీవుల కొరకై తాము చైనాతో యుద్ధానికి దిగబోమని' ఐసెన్‌హోవర్ అన్నారు.

ప్రపంచ ప్రజాభిప్రాయం ఏమరుపాటుగా ఉన్నప్పుడు ఇతర దేశాలపై కయ్యానికి కాలు దువ్వటం, తమ ఆటలు సాగవని గుర్తించినపుడు ఒకడుగు వెనక్కు వేయటం అమెరికన్ సామ్రాజ్యవాదుల రాజనీతిలో భాగం. లెబనాన్ ఉదాహరణ అదే తెలియజేస్తుంది. దూరప్రాచ్యంపై ఐసెన్‌హోవర్ డుల్లెస్‌ల ప్రకటనలు అట్టి వెనుకడుగుకు చిహ్నమో కాదో వేచి చూడవలసి ఉంది.

క్విమోయ్, మట్సు దీవులను, తైవాన్ దీవిని, సాయుధ చర్యలద్వారా స్వాధీనం చేసుకోటానికి చైనాకు హక్కు ఉన్నది, బలమూ ఉన్నది ఎప్పటికీ శాంతియుత పద్ధతులన్నిటినీ పూర్తిగా వినియోగించుకోటానికి చైనా సిద్ధంగా ఉన్నది.

దూరప్రాచ్యంలోని ఉద్రిక్తతను శాంతియుతంగా పరిష్కరించటానికి నేడొక కొత్త అవకాశం లభించింది. ఇందుకు కృషిచేస్తున్న ఇండియావంటి తటస్థదేశాల యత్నాలకు మరి కొంత బలం లభించింది. ఈ అవకాశాన్ని ప్రపంచశాంతిశక్తులు సద్వినియోగం చేసుకోవాలి. క్విమోయ్ మట్సు దీవులను అమెరికా ఖాళీ చేయాలని ప్రపంచ ప్రజాభిప్రాయం ఎలుగెత్తి చాటవలసి ఉంది.

## జాతి వివక్షపరాకాష్ఠ

### అమెరికాలో దుర్ఘటన

క్లింటన్ (టెన్నిసీ), అక్టోబరు 5

జాతి వివక్షత బాటిచే ప్రధాన ప్రాంతాలలో ఒకటైన టెన్నిసీ రాష్ట్రంలోని క్లింటన్ నగరంలో ఒక హైస్కూలు సమీపంలోకి తెల్లవారు జామున దూసు ప్రేలుళ్లు సంభవించాయి.

1956 లో ఈ ప్రాంతంలోనే జాతి వివక్షవల్ల అశాంతి పరిస్థితులేర్పడ్డాయి.

ఈ ప్రేలుళ్ళవలితంగా హైస్కూలు భవనం ధ్వంసమైపోయింది. అదృష్టవశాత్తు ఆ భవనంలో ఎవరూలేరు.

## పెట్టుబడిదారీ దేశాలన్నిటా ఆర్థిక సంక్షోభ చిహ్నాలు

### అంతర్జాతీయ ద్రవ్యనిధి నివేదికలోని అంశాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 5

అమెరికా, కెనడా తదితర యూరప్ దేశాల్లో నేడు విస్పష్టంగా కనిపిస్తున్న ఆర్థిక ధోరణులు, అధునాతన పారిశ్రామిక దేశాలు సహితం ఇంకా ఆర్థిక సంక్షోభాల గుప్పిటినుండి బయట పడలేదనే విషయాన్ని స్పష్టంగా రుజువు చేస్తున్నాయని అంతర్జాతీయ ద్రవ్యనిధి నేడు తన పదమూడవ వార్షికనివేదికలో ప్రకటించింది.

బెల్జియం, లక్సంబర్గ్, నెదర్లాండ్ పుచ్చుకుంటుంది. వెనుకబడిన దేశాలకు అప్పు మంజూరుచేస్తుంది, సాంకేతిక సహాయాన్ని అందజేస్తుంది. ద్రవ్యమారకపు రేటు స్థిరంగావుండటానికి ఈసంస్థలోని సభ్యదేశాలు కృషి చేస్తాయి.

## అంతర్జాతీయ ద్రవ్యనిధి గవర్నర్ల వార్షిక సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

ఏ దేశానికి ఏ వస్తువులు ఎంతగా అవసరమో పరిగ్గా తెలియక ప్రపంచ పరిస్థితి కడుగుడుగులుగా వుండడం వలన ఉత్పత్తిదారులు పలు ఇక్కట్లకు లోనవుతున్న విషయాన్ని కేవిక్కడ జరుగబోతున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధి, అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్‌ల గవర్నర్ల సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కాగలదని తెలుస్తోంది.

దీనితోపాటు ఐడుగుదేశాల అవసరాలను పరిశీలించే విషయం కూడా చర్చకు తీసుకొంటారు.

గవర్నర్ల బోర్డు వార్షిక సమావేశానికి రేపు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు. ఆరువారాల ఈ సమావేశానికి అధ్యక్షత వహించే ఆర్థికమంత్రి టి.టి.కృష్ణమాచారి తన ప్రసంగంలో ఈ రెండు సమస్యలను గురించి ప్రధానంగా స్పర్శించనున్నారని తెలుస్తోంది.

ఆసియాలో ఈ సంస్థల ఇతర గవర్నర్లుకూడా ప్రసంగిస్తారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ పి.పి.జాకోబ్‌సెన్ తన వార్షిక నివేదికను లాంఛనప్రాయంగా బోర్డు సమావేశంలో సమర్పించుతారు.

లాంఛనప్రాయంగా జరుగవలసిన ఈ కార్యక్రమాలపూర్తి అయిన వెంటనే గవర్నర్లు వివిధ సమస్యలపై చర్చలకు పూనుకొంటారు.

## సూర్యాపేటకు టెలిఫోను

### అధికారులకు శ్రీ ధర్మభిక్షం గారి విజ్ఞప్తి

హైద్రాబాదు, అక్టోబరు 6

సూర్యాపేటకు టెలిఫోను సౌకర్యం కల్పించవలసిందని శాసనసభ్యులు శ్రీ బి. ధర్మభిక్షంగారు హైద్రాబాదు పర్యటనలో తిరుగుతూ అధికారులకు మెమొరాండం సమర్పించారు.

సూర్యాపేట హైదరాబాదు బందరు జాతీయ రహదారి మధ్యగా వుందనీ, ఖమ్మం విజయవాడ హైదరాబాదుతో వర్తకంగల కేంద్రమనీ ఆయన పేర్కొన్నారు. నల్లగొండ, మిర్యాలగూడెం, హుజూర్‌నగర్, భువనగిరి తాలూకాలతో కూడా సూర్యాపేటకు బాలాబద్రత సంబంధాలున్నాయనీ, నాగార్జున సాగర్ ప్రాజెక్టుమూలంగా ఈప్రాంతాలన్నింటికీ టెలిఫోను, టెలిగ్రాఫ్, పోస్టాఫీసు సౌకర్యాలు కాని సూర్యాపేటకుమాత్రం ఇంతవరకు అలాంటివి లేవనీ ఆయన పేర్కొన్నారు. అందుకని సూర్యాపేటకు స్థానిక, ట్రంకు, టెలిఫోన్ సౌకర్యాలు వెంటనే కల్పించాలని విజ్ఞప్తిచేశారు. (వి. వి)

## బోర్డు పాఠశాలల అధ్యాపకుల పై క్రమశిక్షణచర్యలు

### నిబంధనావళిలో మార్పు

హైద్రాబాద్, అక్టోబరు 6

మునిసిపాలిటీలకింద, జిల్లా బోర్డుల కిందగల హైస్కూళ్ళ హెడ్మాస్టర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనే సందర్భంలో వారిని సస్పెండు చేసేముందు ఆ ప్రాంతీయ డిప్యూటీ విద్యాశాఖ డైరెక్టరు సలహా తీసుకోవాలని విధిస్తూ ప్రభుత్వం ఉద్యోగుల నిబంధనావళిని సవరించింది. (వి. వి.)

## అంతరరాష్ట్ర అమ్మకపు పన్ను

హైద్రాబాద్, అక్టోబరు 6

రాష్ట్రంలో ఒకచోట అమ్మకపు పన్నుకాని, కొనుగోలు పన్నుకాని చెల్లించిన వరకును సరాయిరాష్ట్రానికి ఎగుమతి చేసినప్పుడు దానిపై అంతరరాష్ట్ర పన్నువిధించే పక్షంలో అట్టిపన్నును వారికి తిరిగి యివ్వడానికి వీలుగా అమ్మకపు పన్ను నిబంధనలను రాష్ట్ర గవర్నరు సవరించారు. పన్ను వాపసు చేయడానికి కొన్ని నిబంధనలున్నాయి.

## ప్రపంచ బ్యాంకు నుండి రుణాలు

### హెచ్చుమొత్తం తీసుకొన్న దేశాల్లో భారతదేశానిదే అగ్రతాంబూలం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

1957-58 సంవత్సర కాలంలో ప్రపంచ బ్యాంకునుండి అప్పు తీసుకొంటున్న దేశాల్లో ఇటు మొత్తంలోనూ, అటు తీసుకొన్న పద్ధతుల్లోనూకూడా భారత దేశానిదే అగ్రతాంబూలం.

భారతదేశం తీసుకొన్న అప్పు మొత్తం 16 కోట్ల 55 లక్షల డాలర్లు. అంటే 82 కోట్ల రూపాయలు ఈ మొత్తాన్ని యేడుదఫాలుగా తీసుకొన్నది.

ఈవిషయం ప్రపంచ బ్యాంకు వార్షిక నివేదికవలన వెల్లడైంది.

జపాన్ 7 కోట్ల 70 లక్షలను, ఇటలీ 7 కోట్ల 50 లక్షల డాలర్లను అప్పుగా తీసుకొన్నాయి.

ప్రపంచ బ్యాంకు వార్షిక నివేదికలో భారతదేశం తీసుకొన్న ఋణాలకు సంబంధించిన వివరాలు యింకా ఈ క్రింది విధంగా వున్నాయి.

రైల్వేల అభివృద్ధికి 45 కోట్ల రూపాయలు (నాలుగు దఫాలు అప్పులు) ఓడరేవుల అభివృద్ధికోసం రెండు దఫాలుగా 21 కోట్లు, ఉక్కు పరిశ్రమకోసం 16 కోట్ల రూపాయలను భారతదేశం తీసుకొన్నది.

1958 జూన్ 30 వ తేదీతో ముగిసే సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు 866 కోట్ల రూపాయలను అప్పుగా యిచ్చింది. ఇందులో సగానికి పైగా ఆసియా దేశాలే తీసుకొన్నాయి.

## విరాసత్ కార్యాలయం

అక్టోబరు 8

విరాసత్ ఆర్థిక సంఘనిధి నిర్వహణ లేర్పడిన సంఘంలో చిన్న దేశాలకు ప్రాతినిధ్యం ఉండాలని విరాసత్ భారత శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ నేడు విరాసత్ ఆర్థికసంఘ సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించారు.

శ్రీ లాల్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సోవియటు యూనియన్, బ్రెజిల్, ఉరుగ్వే, గ్రీస్, కొలంబియాలు బలపర్చాయి.

## కృశ్చేవ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సోవియట్‌మీద దాడిచేసే పరిస్థితి వస్తుందని ఆప్రకటనలో ఎట్టి ఆధారమూ లేకుండా బహిరంగంగా పేర్కొనబడింది.

"అంటే దీనిఅర్థం-ఐసెన్‌హోవర్ తలచినట్లు, చైనా అంతర్యుద్ధంలో కలుగజేసుకోవడానికి సోవియట్ సిద్ధంగా వుందనేగా?" అని కృశ్చేవ్ ప్రశ్నించారు.

"లేదు, లేదు. మా ప్రకటన యిందుకు పూర్తి భిన్నంగా వుంది. చైనా ప్రజారిపబ్లిక్‌పై బయటనుండి ఎవరైనా దాడిజరిపితే సోవియట్ చైనా ప్రజలకు సాయంగా వస్తానన్నది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే - చైనా రిపబ్లిక్‌పై అమెరికా గనుక దాడిచేసే పక్షంలో సోవియట్ చైనాకు సర్వవిధాలా సాయం చేస్తానని స్పష్టపరచింది" అని ప్రధాని కృశ్చేవ్ పేర్కొన్నారు.

### హెచ్చరిక అవసరం

"తూర్పు ఆసియాలో సుస్థితి వాతావరణంమూలంగానే సోవియట్ ప్రభుత్వం ఇటువంటి హెచ్చరిక చేయవలసిన అవసరం వచ్చింది. చైనా అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యం కల్పించుకోడంతో చైనా రిపబ్లిక్‌తో ప్రత్యక్ష సైనిక యుద్ధ ప్రాంగణంలోకి అమెరికా నెట్టబడింది. అంటే, అమెరికా ఈ యుద్ధ చెలగాటంలోకి కనుక దిగి పట్టయితే సోవియట్ కళ్ళుమూసుకొని కూర్చోలేదు.

"అయితే మేము చైనా అంతర్యుద్ధంలో జోక్యం కల్పించుకోనూలేదు. ఇకముందు కల్పించుకుందామనే తలంపూ మాకులేదు. చాంగ్ ముఠాపై వ్యతిరేకంగా చైనాప్రజలు సాగిస్తున్న పోరాటమే అది. అది వారి అంతరంగిక సమస్య.

తమకు చెందవలసిన ప్రాంతాలను తాము రాబట్టుకోవాలనుకోవడం ప్రతివారికివున్న హక్కు. దీన్ని అపహరించేందుకు ఎవరికీ హక్కులేదు. అందుచేత తమకు న్యాయబద్ధమైన చెందవలసిన క్విమోయ్, మట్సూ దీవులను తమ భూభాగంలో విలీనం చేసుకోవాలని, తైవాన్, పెస్కడోర్ ప్రాంతాల్ని విముక్తం చేయాలన్న కోరిక చైనా ప్రజల ఆంతరంగిక సమస్య.

### ఇంగిత జ్ఞానం

"కొలంబస్ అమెరికాను కనిపెట్టకముందు ఎప్పటినుండో ఈ భూభాగాలన్నీ చైనాకు చెందినవనేది ప్రపంచజ్ఞానమున్న ఎవరికైనా తెలుస్తుంది.

"చాంగ్ ముఠాతో పోరాటాన్ని సమాప్తం చేసుకుంటూ చైనాప్రజల్ని ఆడ్డుకోడానికి అమెరికా ప్రభుత్వం సర్వ యత్నాలు చేస్తోంది ఈ ప్రాంతాలిలను చైనాభూభాగంనుండి వేరుపర్చడమంటే, చైనా అంతర్యుద్ధంలో అమెరికా ప్రత్యక్ష జోక్యం కల్పించుకున్నట్లే.

ఈ వాస్తవాలు ఐసెన్‌హోవర్‌కు తెలుసుకోవలసిన్నవి.

"పదేపదే ఇదే విషయాన్ని చెప్పడం అవసరమని భావిస్తున్నాను. చైనా అంతరంగిక వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం కల్పించుకోడం ద్వారా పర్యవసానాలు, అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రపంచ ఉంటుంది. ప్రజలకు తానున్న చరిత్రకు వారు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది అలాగే చైనా సముద్ర జలసంధి ప్రాంతంలో అమెరికా సాయుధదళాలు జరిపే దురాక్రమణ చర్యలకుకూడా అమెరికాయే పూర్తి బాధ్యత వహించాల్సి వుంటుందని ప్రధాని కృశ్చేవ్ హెచ్చరించారు.

## నారాయణగూడాలో పార్టీ ఆఫీసు ప్రారంభోత్సవం

హైద్రాబాదు, అక్టోబరు 6

హైద్రాబాదు, "ఎ" వార్డు కమ్యూనిస్టుకమిటీ కార్యాలయాన్ని నారాయణగూడాలో నెలకొల్పారు. నగర కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరసింహారావు తీనికి ప్రారంభోత్సవం చేశారు. వివిధ వార్డులలో పార్టీ కార్యాలయాల స్థాపనకు ప్రజలంతా తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రారంభోత్సవానికి సుమారు రెండువేలమంది ప్రజలు వచ్చారు. కమ్యూనిస్టు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జగజీవనప్రసాద్, "ఎ" వార్డు కమిటీ కార్యదర్శి శ్రీ అమృతోజ్ రాం కూడా ఈ సమావేశంలో ప్రసంగాలు చేశారు. (వి. వి.)

## అఖిలభారత ఆర్. ఎం. ఎస్. ఉద్యోగుల మహాసభ

### విజయవాడలో ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 6

అఖిలభారత రైల్వే మెయిల్ సర్వీస్ యూనియన్ మూడవతరగతి ఉద్యోగుల మహాసభ నిన్న సాయంత్రం శ్రీ రామమోహన్ గ్రంథాలయంలో ప్రారంభమైంది. అన్ని రాష్ట్రాలనుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు ఈమహాసభకు వచ్చారు.

స్విట్జర్లాండు పోస్టుఉద్యోగి ప్రతినిధి శ్రీ వెర్నర్ వైస్కిర్చనూ ప్రత్యేక ఆహ్వానంమీద పిలిచారు. ప్రస్తుతం తీవ్రమైన మనదేశంలో పర్యటిస్తున్నారు. నిన్న సాయంత్రం ప్రతినిధుల బసనుంచి మీటింగు ప్రాంతానికి ఉద్యోగులు డ్యూటీ మీద వున్నప్పుడు జీవితాలకు రక్షణ వుండాలి, విశ్రాంతి, వైద్య సౌకర్యాలు వుండాలి, ఫరలకు అరికట్టాలి అంటూ నినాదాలు ఇస్తూ పెద్ద ఊరేగింపుగా వెళ్ళారు. ఈ మహాసభను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

### పాటిల్ ప్రసంగం

"సంతృప్తి చెందిన ఉద్యోగులు అవసరం సుకరమైన పరిపాలనకు ఎంతైనావుంది. మూడున్నర లక్షల మంది ఉద్యోగుల కష్టసుఖాలతో పాటు సంయోగపడమే మంత్రిగా నా ముఖ్య బాధ్యత కేవలం ఆర్.ఎం.ఎస్. ఉద్యోగుల సమస్యలేగాక, రైల్వేశాఖ పనివారు పిడలెవుల్లో పనివాళ్ళలాంటి వారందరి సమస్యలూ నేను పరిష్కరింపబడవలసి వున్నవి వీరందరికీ ఆర్థికస్థోమత పెరగాలి ఉద్యోగులు తమ పనియెడల శ్రద్ధ చూపుతూ అధికారులతో సహకరించి పరిపాలన పటిష్టం చేయడానికి తోడ్పడాలని" ఆయన విజ్ఞప్తి చేశారు.

త్వరలోనే రైల్వేబోర్డుతంటికాన్ని తంతిపాలాశాఖకు కూడా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీపాటిల్ ఈ మహాసభలో వెల్లడించారు. దానికి స్వతంత్ర ప్రతిపత్తి వుంటుందని, దానివలితంగా పరిపాలన చాలా సులభతరం కాగలదనీ, పనిలోజరిగే ఆలస్యాలకు ఇక అవకాశం వుండదని, ఆయన అన్నారు. ఇట్టి ఆలస్యాలవల్ల తంతి తపాలా శాఖకుచెందిన పెద్ద మొత్తాలెన్నో రుణపడ పంచవర్ష ప్రణాళికలో మురిగిపోవడం జరిగిందనీ, ఇట్టి బోర్డు ఏర్పడడంతో ఇకముందు ఎట్టిఆర్థికతరాలు లేకుండా ఈ శాఖకు చెందిన ప్రణాళిక అమలు జరుపుకోవచ్చనీ ఆయన అన్నారు.

### అధ్యక్షోపన్యాసం

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించారు.

ఆయన తన ఉపన్యాసంలో ప్రజలు ఆర్. ఎమ్ ఎస్. ఉద్యోగుల పరిస్థితి తెలుసుకోవాలనీ, ఉత్తరాలు పనిచేయకపోవటంవల్ల వచ్చే గోలుమరకూ గొలుసుకట్టు పనితనే ఈశాఖ ముఖ్యమైనస్థానాన్ని ఆక్రమించుకొన్నదనీ అన్నారు. ఈ శాఖోద్యోగుల పరిస్థితి ఒక తరంనుంచీ అధ్వాన్నమవుతూ వస్తోందనీ ఆయన అన్నారు. తర్వాత ఆయన ఆర్. ఎం. ఎస్. లో గల అనేక సమస్యలనుగురించి ప్రసంగించారు

సభకువచ్చిన ప్రతినిధులూ ఇతర పెద్దలూ, ఆహ్వానంమీద వచ్చినవారు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు గారు స్వాగతం పలికారు.

సభ జయప్రదంకావలెనని కోరుతూ చైనా తంతిపాలా శాఖోద్యోగులసంఘం, పంజాబులగవర్నరు, తంతిపాలాశాఖ డైరెక్టరుజనరల్, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రభృతులు సందేశాలంపారు.

నేడు సమయనిర్ణయసభ కొనసాగి హనుమంతరావు గ్రంథాలయంలో జరుగుతున్నది.

## యు. పి. జనసంఘ ఆందోళన విరమణ

లక్నో, అక్టోబరు 6

ఉత్తరప్రదేశ్ భారతీయ జనసంఘ కార్యవర్గం 24 రోజులుగా సాగిస్తున్న ఆహార ఆందోళనను నేడు విరమిస్తూ ఏకగ్రీవ నిర్ణయం చేసింది.

## విజయవాడ టెలిగ్రాఫ్ ఆఫీసుకు కొత్తభవనం

### శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 6

కొండులక్షల ఖర్చుతో నిర్మించిన విజయవాడ సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు కొత్తభవనానికి కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు ప్రారంభోత్సవం చేశారు

ఆంధ్ర ప్రాంతంలో తంతిపాలాశాఖ విస్తరిస్తున్నదనడానికి ఈ భవనమే నిదర్శనమని ఆయన అన్నారు.

కొత్త భవనాలు, కొత్త పరికరాలు ఒక్కటే పరిపాలనా సౌకర్యం పెంచడానికి చాలవనీ, వ్యక్తులతో కూడా పుత్సాహం వుండాలనీ ఆయన అన్నారు. తంతి తపాలా పనివారి పరిస్థితులను చక్కదిద్దడానికి తాము ప్రయత్నించాలనుకుంటున్నామని ఆయన చెప్పారు.

ఎన్నికలలోజరుగుతున్న కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావించి అవినీతి అవకాశం లభించిందని ఇక్కడి వారంటే తనకెంతో అభిమానమనీ శ్రీ పాటిల్ అన్నారు. విశాలాంధ్రను సాధించుకొన్నందుకాయన ఆంధ్రులను అభినందించారు.

అంతకుముందు ఆంధ్ర సర్కిల్ తంతిపాలా డైరెక్టరు శ్రీ వి. స్వామినాథన్ శ్రీ పాటిల్‌కి స్వాగతంఇస్తూ ప్రసంగించారు. గత మూడు సంవత్సరాలుగా విజయవాడ టెలిగ్రాఫ్ ఆఫీసు ఎంత ప్రముఖంగా పనిచేసిందీ ఆయన వివరించారు.

మద్రాసు, హైద్రాబాదు, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ రాజమండ్రీలకు ఇది మధ్యస్థంగా వుందన్నారు.

విజయవాడ కేంద్ర టెలిగ్రాఫ్ కార్యాలయంనుంచి ప్రతిరోజూ సగటున 517 టెలిగ్రాములు బయటకు వెళ్తాయి. 483 టెలిగ్రాములు ఇక్కడికి వస్తాయి. 81 ఫోనోగ్రాములు తీసుకొంటున్నారు. 121ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరాలను బట్వాడా చేస్తున్నారు. ఇక్కడినుంచీ రోజూ లక్షా ముప్పైవేల ఆంధ్రులను బజాలను టెలిగ్రాఫ్ చేస్తూవుంటారు. కాల్స్ టెలిగ్రాం పదాల సంఖ్య 1260. ఆంధ్ర సర్కిలులో 860వుండే తపాలాఫీసులసంఖ్య 5436కు పెరిగింది.

1958 లో 24 ఎక్స్‌ఛేంజీలుమాత్రమే వుండేవి. ఇప్పుడవి 91. టెలిఫోన్లు 2054 నుంచి 7067కి పెరిగాయి. విశాఖపట్నం, గుంటూరులో టెలిఫోన్లను పెంచడానికి పనిజరుగుతున్నది.

విజయవాడ టెలిఫోను సిస్టంని ఆటోమేటిక్ సిస్టంగా మార్చడానికి ఒక కార్యక్రమాన్ని చేశారు. విజయవాడలో 21 పోస్టాఫీసులున్నాయి. 2 టెలిగ్రాఫు ఆఫీసులు, ఒక టెలిఫోను ఎక్స్ఛేంజ్, రెండు పెట్రోల్ ఆఫీసులు, ఒక స్టాకిస్టర్ స్టేషను వున్నాయి అని శ్రీ స్వామినాథన్ వివరించారు.

## ఇంగ్లీషుస్థానే ప్రాంతీయ భాషలు

### శ్రీ దినకర్ ఉపన్యాసం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

భారతదేశంలో ఆంగ్లభాష ఎన్నటికీ ప్రజాభాష కాలేదనీ, అందువలన దానిస్థానే హిందీ భాష, ప్రాంతీయ భాషలు అభివృద్ధిచెందాలని ఢిల్లీ హిందీసాహిత్య సమ్మేళనం తొమ్మిదవ వార్షికోత్సవ మహాసభకు అధ్యక్షత వహిస్తూ ప్రముఖ హిందీ కవయిత్త, పార్లమెంటు సభ్యుడు శ్రీ రామధారీ సింగ్ దినకర్ ఉపన్యసించారు.

జీవితంలో హిందీభాష, ప్రాంతీయభాషలు ప్రముఖపాత్ర వహిస్తాయేగాని ఇంగ్లీషు విద్యావంతుడు ప్రజాసామ్యం చెడకుండా తీసుకొనిరాలేమని ఆయన అన్నారు.

## మాడేరు పంచాయితీ ఎన్నికలు

మాడేరు, అక్టోబరు 8

విశాఖపట్నం జిల్లా మాడేరు గ్రామ పంచాయితీకి యీ క్రింది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీయుతులు సలుపుల ఆదిశేషయ్య, ఆలేపల్లి దానయ్య, మూడు నూతల వెంకయ్య (రిజర్వుడు), తిరుమలశెట్టి శాలయ్య, తమ్మి వెంకటేశ్వర్లు, మొగ్వ తిరుపతయ్య, మోతుకూరి చంద్రయ్య.

# రేడియో

బుధవారం అక్టోబరు 8

### విజయవాడ

ఉదయం: 6-40 భక్తిరంజని; 7-15 ఎమ్. సీతారామానుజాచారి (హైద్రాబాద్ నుండి రిలే); 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 1-0 లలితసంగీతం; 1-30 కె. సుబ్రహ్మణ్యం: వీణ; 2-0 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి; సాయంత్రం: 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామస్థులకు - పురాణకాలక్షేపం; 7-30 మద్రాసు నుండి రిలే; 7-40 ఫిల్మ్‌సంగీతం; 8-0 హైద్రాబాద్‌నుండి రిలే; 9-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి; 10-0 న్యూస్‌రీల్: నిలయ విద్యార్థులు; 10-30 సమాప్తి

### హైద్రాబాద్ (బి)

ఉదయం: 7-15 ఎమ్. సీతారామానుజాచారి; మధ్యాహ్నం 1-0 రంగవల్లి; 2-10 లలిత్‌సంగీత్; సాయంత్రం: 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామసీమ; 8-0 నూనెంటు రాయి నాటకం ఉపేంద్రనాథ్ అవస్థ రచించిన హిందీ మాతృకకు తెలుగు అనువాదం; 9-15లలిత్ సంగీత్; 10-30 సమాప్తి

### మద్రాసు (బి)

ఉదయం: 7-15 వాద్యసంగీతము-నిలయ విద్యార్థులు; మధ్యాహ్నం: 12-0 కార్మికులకు- (తమిళం); 1-0 గీతమాలిక; 1-40 కదంబం; 2-0 అశాస్త్రీయ రికార్డులు; సాయంత్రం: 6-15 నాటిక; 6-30 కదంబం; 7-30 జోకర్ప్రవచనము ప్రపంచ వార్తా సమీక్ష; 8-0 హైద్రాబాద్‌నుండి రిలే; 9-15 గానలహరి; 10-30 సమాప్తి.

# బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 6
మధ్యాహ్నం 1 గంట

### బంగారం ధరలు

| | | |
|---|---|---|
| మేలిమి: పాట్లా | 107 | 9 0 |
| నూనె | 106 | 12 0 |
| నగరము | 72 | 8 0 |
| కాంతి: 100 తులములు | 184 | 0 0 |
| తులము | 1 | 14 0 |

### బియ్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 కాంబిరు (కొత్తది) క. | 71 | 0 0 |
| కంకణాలు | 66 | 0 0 |
| 12 కాంబిరు | 64 | 0 0 |
| అక్కుడు | 63 | 8 0 |
| కనుము | 62 | 0 0 |
| కొనాబుడి | 61 | 0 0 |

### అవరాల ధరలు

| | | |
|---|---|---|
| మినుములు 240 కాం. | 47 | 0 0 |
| కందులు 48/- | 55 | 0 0 |
| పల్లపెసలు(నూనాటి) | 64 | 0 0 |
| పచ్చపెసలు 250 కాం. | 70 | 0 0 |
| పచ్చపెసలు(పెట్టిన) | 55 | 0 0 |
| శనగలు (తేలాటి) | 50 | 0 0 |
| ,, (నంజాలు) | 48 | 0 0 |
| శనిగలు (26 కాంబిరాలు) | 22 | 0 0 |
| ఉలవలు 48/- | 46 | 0 0 |
| ఆముదాలు | 46 | 8 0 |
| పంచదార (ఉయ్యూరు) | 104 | 8 0 |
| కొబ్బరినూనె డబ్బా | 89 | 4 0 |
| నల్లతిల నువ్వులు | 9-8-0 | 12 0 0 |
| తెల్లం ,, | 4-4-0 | 6 8 0 |
| బెల్లం ,, | 18-0-0 | 21 0 0 |
| పసుపు ,, | 2-0-0 | 2 14 0 |
| చింతపండు ,, | 5-0-0 | 6 8 0 |
| నువ్వులనూనె ,, | | 84 0 0 |
| కేరళకనకమ్ 177 కా. | | |
| పద్దయ్యకేరళ | 70 | 0 0 |
| కోనాడ | 70 | 8 0 |
| నూనె నువ్వులు | 18 | 5 0 |
| ,, కేర 160 కాంబిరాలు | 22 | 14 0 |
| కొబ్బరికాయలు 1000 కాయ | 207 | 0 0 |
| ,, కొత్త | 190 | 0 0 |
| కుంకుడు 100 | 97 | 0 0 |
| తిలో ఫార్వర్డ్ సెప్టెంబరు | 91 | 4 0 |
| తర్వాత 2 వ పట్టు | 9 | 8 0 |
| తర్వాత 3 వ పట్టు | 11 | 8 0 |

# కడప తాలూకాలో మెట్ట ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి

## వెంటనే సరఫరా చేయాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ వినతి

కడప, అక్టోబరు 8

కడప తాలూకా మెట్టప్రాంతాలైన చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు, జాలిపేట, ఫిర్కాలకు వెంటనే విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరుతూ కడపతాలూకా కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ మహాసభలో తీర్మానించారు.

మహాసభ ఆలంఖాన్‌పల్లెలో సెప్టెంబరు 28 వ తేదీన జరిగింది. 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ యస్. నాగిరెడ్డి, శ్రీ యస్. వరదారెడ్డి, శ్రీ డి. బాలిరెడ్డిగార్లు అధ్యక్షవర్గంగా పనిచేశారు. జోలి యాట్ కార్యక్రమ, వాసిరెడ్డి భాస్కరరావు, ఉన్నవ లక్ష్మీనారాయణగార్లకు జోహార్లర్పించడంతో మహాసభ ప్రారంభమైంది. నిర్బంధ శాసనంలో బహిరంగంగా శాసనాలకు గురియై తమ నిండు ప్రాణాలర్పించిన, యు. రాజుపాలెం కమ్యూనిస్టు కార్యకర్తలు మూలన్న, చిన్న కెంటన్న, పెద్ద వెంకటన్న, పెద్దపసుపుల కమ్యూనిస్టు కార్యకర్త వెంకటకొండారెడ్డిగార్లకు జోహార్లర్పించారు. మహాసభ నిర్వహణకు శ్రీ కె. సుబ్బన్న, యస్. ఈశ్వరరెడ్డి, జె. సి. సుబ్బన్న గార్లు పారిధ్యనిర్వహించారు. తర్వాత తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కె. సుబ్బన్నగారు, నివేదికను ప్రవేశపెట్టారు. గతమహాసభనాటికి 30 మంది సభ్యులుగా వున్న తాలూకా పార్టీ సభ్యత్వం ప్రస్తుతం 110 కి పెరిగిందని అందులో వివరించారు. చర్చలనంతరం కొన్ని సవరణలతో నివేదికను మహాసభ ఆమోదించింది.

తదనంతరం శ్రీ కె. సుబ్బన్న, యస్. నాగిరెడ్డి, యస్. ఈశ్వరరెడ్డి, జె. సి. సుబ్బన్న, డి. బాలిరెడ్డి, జి. శ్రీనివాసులురెడ్డి, కె. కృష్ణారెడ్డి, యం. చెంచురామయ్య, ఇ. వి. సుబ్బన్నగార్లు నూతన తాలూకా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఏటికాల్వల - టేటికాల్వల క్రింది భూములకు నీటిపారుదలా లేగ్గించేందుకు, కాల్వల మరమ్మతులు చేసేందుకు తగువర్యలు ప్రభుత్వం తీసుకోవాలని మహాసభలో తీర్మానించారు.

చేనేత కార్మికులకు తగిన జీవన భృతిని కల్పించాలని, జిల్లా కమిటీలలో కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులను తీసుకోవాలని, కడప పట్టణంలో మలేరియా దోమల నిర్మూలనకు, అదనపు సిబ్బందిని నియమించి, డి. డి. టి. పట్టణం అన్ని ప్రదేశాలలో చల్లాలని, రోడ్లను మరమ్మతు చేయాలని పట్టణంలో రైల్వే స్కీమును ఏర్పరచాలని తీర్మానాలు చేశారు.

రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగింది. 8 వేలమంది ప్రజలుకచ్చారు. సభకు శ్రీ యస్. నాగిరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సభానంతరం, ఆలంఖాన్‌పల్లె రవీంద్ర నాట్యమండలి వారిచే "మాభూమి" నాటకం ప్రదర్శింపబడింది.

## గ్రామకమ్యూనిస్టుశాఖా మహాసభలు

ముసునూరు, అక్టోబరు 3

కృష్ణాజిల్లా ముసునూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ ప్రథమ మహాసభ ఇటీవల తేలప్రోలు వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. ప్రారంభంలో మృత వీరులకు శ్రీ ఈదర బాలనారాయణరాజుకు జోహార్లు అర్పించారు. శ్రీ అట్లూరి బసివిరెడ్డి కార్యదర్శిగా, శ్రీ తేలప్రోలు ఉమామహేశ్వరరావు సహాయ కార్యదర్శిగా కొందరితో కూడిన కమిటీ ఎన్నుకోబడింది.

నూజివీడునుండి ముసునూరు మీదుగా వేలువుచ్చర్లకు వున్న బస్టాండుకు భారీలు పూర్తిచేసి తిరిగి రోడ్డును బాగుపర్చాలని, తమ్మిలేరుకు రిజర్వాయరు నిర్మించి, కాలువల ద్వారా ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తీర్మానించారు.

ముసునూరు బ్లాక్‌కమిటీని యింకా కనకు ఏర్పరచుటకు నిర్ణయించారు.

## గోనబోయినపల్లి

తేనకొండ తాలూకా గోనబోయినపల్లి గ్రామ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ ఎస్. వాసుదేవుగారి అధ్యక్షతన జరిగింది. 25 మంది సభ్యులు పాల్గొన్నారు.

పి. బాలకిష్టయ్యగారు కార్యదర్శిగా, శ్రీ యింజమూరు యల్లయ్యగారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

## మూడుదండ్ల

తేనకొండ తాలూకా మూడుదండ్లగ్రామ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్యసమావేశం శ్రీ ఎస్. వాసుదేవరావుగారి అధ్యక్షతన జరిగింది. 32 మంది సభ్యులు పాల్గొన్నారు. శ్రీ పండిని రాంబ్రహ్మారెడ్డిగారు కార్యదర్శిగా, పండిని బంగారెడ్డిగారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

## బండకేశిరెడ్డిపల్లె

జవగామతాలూకా బండకేశిరెడ్డిపల్లె కమ్యూనిస్టుపార్టీశాఖ మహాసభ సెప్టెంబరు 24 వ తేదీ శ్రీ వల్లపట్ల రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

శాఖ కార్యదర్శిగా శ్రీ పి. నర్సిరెడ్డిగారిని ఎన్నుకున్నారు.

## సింగరాయకొండ

నెల్లూరుజిల్లా కందుకూరుతాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశం సింగరాయకొండలో సెప్టెంబరు 25 వ తేదీ శ్రీ పి. వి. శేషయ్యగారి అధ్యక్షతన జరిగింది. అక్టోబరు నెలలో తాలూకాపార్టీ మహాసభను జరపాలని నిర్ణయించారు.

## కరేడు

కందుకూరు తాలూకా కరేడు గ్రామ కమ్యూనిస్టుశాఖ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం సెప్టెంబరు 27 వ తేదీ శ్రీ బత్తుల శివారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. తాలూకా పార్టీ మహాసభను అక్టోబరు నెలలో తమ గ్రామంలో జరపాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

## చిన్న కనుమళ్ళ

కందుకూరుతాలూకా చిన్నకనుమళ్ళ గ్రామంలో సెప్టెంబరు 28 వ తేదీన గ్రామ పార్టీశాఖ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం శ్రీ పాకా కోటయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులనుగురించి, పార్టీ నిర్మాణాన్ని గురించి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. యల్. నారాయణ, శ్రీ డి. వెంకటేశ్వర్లుగార్లు మాట్లాడారు.

తదనంతరం శ్రీ తలుపుంచి రామిరెడ్డిగారి అధ్యక్షతన గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం జరిగింది. శ్రీ తన్నీరు కోటయ్యగారిని గ్రామ పార్టీశాఖ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

"విశాలాంధ్ర" దినపత్రికను గ్రామ కేంద్రంలో చదివి అందరకు వివరించాలని, రాత్రిపాఠశాల ఒకటి నడపాలని, రైతులను రైతుసంఘంలో సభ్యులుగా చేర్పించాలని నిర్ణయించారు.

నాటక కళను పోషించాలని కేడర్ అన్నారు.

## సభలు సమావేశాలు

చిత్తూరుజిల్లా పుత్తూరుతాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ అక్టోబరు నెల 8, 9 తేదీలలో పుత్తూరులో జరుగుతుంది. ప్రతినిధులందరు 8 వ తేదీ ఉదయం 7 గంటలకు పుత్తూరు చేరుకోవాలి.

* * *

బందరుతాలూకా పెదకరంగి కార్యకర్త సమావేశం ఈ నెల 10 వ తేదీ ఉదయం 9 గంటలకు బందరులో జరుగుతుంది.

* * *

కృష్ణాజిల్లా గూడూరు గ్రామ రైతుల సభ ఈ నెల 10 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు బందరులో జరుగుతుంది. [illegible]

## కడపజిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభ

కడప, అక్టోబరు 3

కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ 5 వ మహాసభ ఏర్పాట్లకై శ్రీ వి. వెంకటేశ్వర్లు (అడ్వకేట్)గారు అధ్యక్షులుగా, శ్రీ కె. సి. సుబ్బన్నగారు కార్యదర్శిగా, సభలో 11 మంది సభ్యులతో ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది.

## ఆంధ్ర కొక్కోకోటీలు

విజయవాడ, అక్టోబరు 2

పూర్వాంధ్రరాష్ట్ర కొక్కోకోటీలు సంఘం 3 వ వార్షికోత్సవాలని నిన్న జరిగిన కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు. ప్రథమ అఖిలభారత కొక్కోకోటీలకు రాష్ట్రటీమును పంపాలని కూడ తీర్మానించారు.

ఆంధ్రలోవున్న ప్రతి పల్లెలోను, పట్టణంలోను, జిల్లాలోను ఒక్కొక్క కొక్కోసంఘం ఏర్పాటు రాష్ట్ర సంఘానికి తెలియజేయవలసిందిగా తీర్మానించారు.

## కాళహస్తి పంచాయితీ పనివారి సమావేశం

కాళహస్తి, అక్టోబరు 3

కాళహస్తి పంచాయితీ, పారిశుధ్యపనివారి పి. అగ్రహారం, అగ్రహారమిట్టపుస్తూరు కలిసి కాళహస్తి మునిసిపాలిటీగా ఏర్పడేనందర్భంలో పంచాయితీలలో పీఠములుచేస్తేవారు, కక్కుసు ఎత్తేవారు, మురికినీరు తోడేవారు తమ పనివారంగా పనివారంతా శ్రీ వెంకటప్పయ్యగారి అధ్యక్షతన సమావేశమై, మునిసిపల్ వర్కర్సు యూనియన్‌ను స్థాపించుకున్నారు.

శ్రీ వెంకటప్పయ్య అధ్యక్షులుగా శ్రీ బంగారయ్య, శ్రీ వీరయ్యగార్లు కార్యదర్శులుగా 9 మందితో కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు.

## కాళహస్తి పంచాయితీ పనివారికి ఇంటి అద్దె

కాళహస్తి, అక్టోబరు 3

కాళహస్తి పంచాయితీలో పనిచేసే పారిశుధ్యపనివారికి ఇంటిఅద్దె అలవెన్సు నెలకు 18 రు 8 ఇవ్వాలని శ్రీ వెంకటప్పయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానం సెప్టెంబరు 30 వ తేదీ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

బోడ్డుపాడు పంచాయితీ తిరుపతి ప్రతిపాడు పశువుకుందిరంలోను ఒక "విశాలాంధ్ర" పత్రికను పెట్టాలని తీర్మానించారు.

## 12 నయాపైసల చేనేత రిబేట్

### శాశ్వతంగా ఇప్పించాలని విజ్ఞప్తి

పెద్దాపురం, అక్టోబరు 3

చేనేత పాప్లిన్‌లకు 12 నయాపైసలు రిబేట్ శాశ్వతంగా యిప్పించవలసిందిగానూ, నూలువంగులు రసాయనిక ధరలు తగ్గించవలసిందిగానూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ సెప్టెంబరు 27 వ తేదీ పెద్దాపురం చేనేత సహకార సంఘ మహాసభలో తీర్మానించారు. శ్రీ బర్ల అప్పారావుగారు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం పైలాలో పత్తిని మేరు ధరం 18 రూ 250 ల వరకు ఉన్నది. పై మొత్తం కు 100 లకు తగ్గించి ధరలు మార్పు చేయించాలని కాకినాడ లో అసిస్టెంట్ కలెక్టరు రిజిస్ట్రారువారిని కోరుతూ తీర్మానించారు.

## ఆక్రాయిపన్ను వసూలుకు నిరసన

### ఆంధ్రప్రదేశ్ బట్టలవర్తకుల మహాసభ తీర్మానం

విజయవాడ, అక్టోబరు 1

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో పురపాలకసంఘాలు ఆక్రాయిపన్ను వసూలుచేయు తలపెట్టడంపట్ల నిరసన తెలుపుతూ, ఆ పన్నుకు విరమించుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బట్టల వర్తకుల మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ సెప్టెంబరు 28 వ తేదీ ఇక్కడ శ్రీ వల్లభురూపస్వామి గారి అధ్యక్షతన జరిగింది.

కట్టుదుస్తుల, [illegible], వస్త్రాలు, బనీన్లపై అమ్మకంపన్ను రద్దుచేయాలనికూడా ప్రభుత్వమువారిని కోరుతూ ఇంకా తీర్మానం చేశారు.

# సమ్మె చేయాలని నాపడా ఉప్పు కార్మికుల నిర్ణయం

నాపడా, అక్టోబరు 3

నాపడా సాల్టు వర్క్సులోగల ఉప్పు కంపెనీల యజమానులు ఉప్పు కార్మికులకు ఇవ్వవలసిన బాకీ మొత్తం 15 రోజులలోగా చెల్లించకపోతే ఆయా కంపెనీలలోని కార్మికులు సమ్మె చేయాలని నాపడా వర్కర్స్ ఉప్పు కార్మికుల యూనియన్ తృతీయ వార్షిక సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం సెప్టెంబరు 28 వ తేదీ నాపడా ఉన్నతపాఠశాల ఆవరణలో శ్రీ చెమ్మారు గురువాధ రావుగారి అధ్యక్షతను (నాపడా పంచాయితీ అధ్యక్షులు) జరిగింది. 500 మంది ఉప్పు కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.

నాపడా వర్కర్సు ఉప్పు కార్మిక యూనియన్ అధ్యక్షులుగా శ్రీ దుర్గా సూర్యనారాయణరెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

సీజనుఆఖరులో కార్మికులకు యివ్వవలసిన జీతాలు మొత్తం రు. 2,20,000 ఆ కార్మికులకు చెల్లించకుండా అనేక విధాల యాజమాన్యం గురి చేస్తున్న కంపెనీల యజమానుల నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ తీర్మానించారు.

## లారీలకొద్దీ బియ్యం తరలింపు

గంపలగూడెం, అక్టోబరు 3

కృష్ణాజిల్లా తిరువూరుతాలూకాలోని రైసుమిల్లులలోని నిల్వధాన్యం, బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం, స్వాధీనం చేసుకుంటుందని లారీలకొద్దీ కొత్తగూడెం వద్దకు ప్రభుత్వాలకు తరలిస్తున్నారు. చిన్నరకస్తులు చేస్తులో దొంగ బిల్లులు వ్రాసి స్థానిక ప్రజలకు గోడౌన్లలో నిల్వచేస్తున్నారు. ఈవిధంగా పదిరోజుల నుంచి జరుగుతున్నది. ఈ అవకతవకలు తీసుకొని బియ్యం ధరలు పెరగుకుండని తాలూకాలోని ప్రజలు భయపడుతున్నారు.

## మొవ్వ దెబ్బలాట కేసు కొట్టివేత

బందరు, అక్టోబరు 4

1955 ఫిబ్రవరి జనరల్ ఎన్నికలలో దివితాలూకా మొవ్వ వారి జనవాదాలో మొవ్వ మునసబ్ వర్తకులను కొట్టారని పెట్టిన కేసును బందరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మునసబు విచారించి యీ రోజున కొట్టివేశారు.

ఈ కేసులో 85 మంది ముద్దాయిలు వున్నారు. ముద్దాయిల తరఫున అడ్వకేటు శ్రీ యలమంచిలి నాగభూషణం, అడ్వకేటు శ్రీ కె. మద్దిరామయ్య వర్తకులకు హాజరైనారు. ఫిర్యాది తరఫున ప్రభుత్వం కేసు పెట్టి నడిపింది.

ఈ కేసు మూడు సంవత్సరాల 8 నెలలు విచారణ జరిగింది.

## ఉల్లిపాలెం పంచాయితీ ఎన్నికలు

మంగళగిరి, అక్టోబరు 3

దివితాలూకా ఉల్లిపాలెం గ్రామ పంచాయితీ ఎన్నికలలో వర్తకసంఘం తరఫున విజయం లభించింది. వర్తకసంఘంతరఫున కమ్యూనిస్టులు, అభ్యుదయ కాముకులు వున్నారు. వర్తకసంఘంతరఫున 6 స్థానాలు, కాంగ్రెసు పక్షానికి 2 స్థానాలు వచ్చాయి.

వర్తకసంఘంతరఫున తరఫున గెలిచిన అభ్యర్థులు పేర్లు: శ్రీ బజే వీరరాఘవయ్య (స్వతంత్ర) శ్రీ పడకుట బసవయ్య (కమ్యూనిస్టు) శ్రీ పిడిగాని అప్పయ్య (జనరల్-స్వతంత్ర) శ్రీ పోలాబత్తిన భాజారావు (రిజర్వుడు-కమ్యూనిస్టు) శ్రీ గంగుల వెంకటేశ్వర్లు (స్వతంత్ర) శ్రీ కోలా గోపాలస్వామి (కమ్యూనిస్టు)

కాంగ్రెస్ అభ్యర్థులు పేర్లు: శ్రీ పరుచూరు బుచ్చిరాజయ్య, శ్రీ పిన్నమనేని సుబ్బారావు.

## కనగాల పంచాయితీ ఉపఎన్నిక

కనగాల, అక్టోబరు 1

గుంటూరుజిల్లా తేలప్రోలు తాలూకా కనగాల పంచాయితీ 4 వ వార్డు ఉప ఎన్నికలో అభివృద్ధి కాముకులందరు బలపర్చిన అభ్యర్థి శ్రీ గుంటూరు భాస్కరరావుగారు 151 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

## బుర్రకథ దశంవారికి సన్మానం

పిఠాపురం, అక్టోబరు 3

పిఠాపురం "లైట్ అండ్ బుర్రకథ దళం" వారికి సెప్టెంబరు 29 వ తేదీ రాత్రి సన్మానం జరిగింది. సభకు శ్రీ యం. భావజ్ఞాచారిగారు అధ్యక్షత వహించారు. శ్రీ దేవరపల్లి సత్యనారాయణరావుగారు సన్మానిగులను పరిచయం చేశారు.

తరువాత శ్రీ బి. రంగదేశికారు, గానకోకిల శ్రీ పి. రామానుజులను సువర్ణఘంటాకంకణంతోనూ, హాస్యధూమణి శ్రీ పి. రాజును, శ్రీ సి. హెచ్. వీరరాజును "కళాప్రపూర్ణ పతకం"లతోనూ అలంకరించారు. "పాడుతా పట్టాభిషేకం బుర్రకథ" రచయిత శ్రీ గుండారపు రాముగారిని నూతన వస్త్రతాంబూలాలతో సత్కరించారు.

అనంతర "పాడుతా పట్టాభిషేకం" బుర్రకథ చెప్పబడింది.

## కవి సన్మానం

కడప, అక్టోబరు 1

కడప రామకృష్ణ కాండరీ స్కూలులో సెప్టెంబరు 28 వ తేదీన అశోక్ పామ్రాట్ కృతికర్త శ్రీ కల్లూరు వెంకటనారాయణరావుగారికి సన్మానం జరిగింది. సభకు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

తెలుగుపండితులు శ్రీ ఎస్. సుబ్బరామశర్మగారు కవిగారిని పరిచయం చేశారు. శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, తెలుగుపండితులు శ్రీ జనమంచి వెంకట సుబ్రహ్మణ్యశర్మగారు "అశోకపామ్రాట్" కావ్యాన్ని గురించి ఉపన్యసించారు. కవిగారికి రు 116 లు, శాలువాల్యను శ్రీ ఆర్. రంగనాథం (అడ్వకేట్) గారు బహూకరించారు. గ్రంథాన్ని అచ్చు చేయడానికి రెండువేల రూపాయలు విరాళం యిచ్చిన మోడా శేషయ్యగారు (సంగ్రామ వ్యాప్తవ్యులు) చాల అభినందనీయులని సభాధ్యక్షులు అన్నారు.

## మొవ్వ దెబ్బలాట కేసు కొట్టివేత

బందరు, అక్టోబరు 4

1955 ఫిబ్రవరి జనరల్ ఎన్నికలలో దివితాలూకా మొవ్వ వారి జనవాదాలో మొవ్వ మునసబ్ వర్తకులను కొట్టారని పెట్టిన కేసును బందరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మునసబు విచారించి యీ రోజున కొట్టివేశారు.

ఈ కేసులో 85 మంది ముద్దాయిలు వున్నారు. ముద్దాయిల తరఫున అడ్వకేటు శ్రీ యలమంచిలి నాగభూషణం, అడ్వకేటు శ్రీ కె. మద్దిరామయ్య వర్తకులకు హాజరైనారు. ఫిర్యాది తరఫున ప్రభుత్వం కేసు పెట్టి నడిపింది.

ఈ కేసు మూడు సంవత్సరాల 8 నెలలు విచారణ జరిగింది.

## సత్తెనపల్లి పంచాయితీ కార్మికుల సమావేశం

సత్తెనపల్లి, అక్టోబరు 3

సత్తెనపల్లిపంచాయితీబోర్డు కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 29 వ తేదీన సత్తెనపల్లిలో జరిగింది. వర్సరావుపేట మునిసిపల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ దాసరి యాకోబుగారు అధ్యక్షత వహించారు. రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ కొడు నాగయ్యగారు సభలో జరుగబోయే రాష్ట్రమహాసభ వివరాలను కార్మికులకు తెలియపర్చారు.

ప్రస్తుతం పంచాయితీబోర్డు కార్మికులకు అమలులో లేనట్టి యింటి అద్దెను మునిసిపల్ కార్మికులకు అమలుపర్చినట్లు పంచాయితీబోర్డు కార్మికులకుకూడా ప్రభుత్వంవారు వర్తింపచేయాలని కోరుతూ తీర్మానించారు.

పెట్టివారికి చేయు నిరాకరించిన కార్మికుని తిరిగి పనిలోకి తీసుకోవాలని కాంట్రాక్టరు ఇన్‌స్పెక్టరును కోరుతూ తీర్మానించారు.

## 'చౌక డిపోలు స్థాపించాలి'

### బందరుతాలూకా వ్యవసాయ కూలీసంఘ విజ్ఞప్తి

బందరు, అక్టోబరు 3

ప్రస్తుతం నియ్యం ధరలు విపరీతంగా పెరిగినందున వ్యవసాయకూలీలకు, పేదలకు చౌకడిపోల ద్వారా నియ్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇక్కడ బందరు తాలూకా వ్యవసాయకూలీ సంఘ సమావేశంలో తీర్మానించారు. శ్రీ కిలం పుల్లయ్యగారు అధ్యక్షత వహించారు.

కూలీసంఘ నేతకుడు శ్రీ చిలుకోటి వెంకయ్య మృతికి సంతాపం ప్రకటించారు.

అక్టోబరు ఆఖరుకు తాలూకాలో కుటుంబసభ నిర్వహించాలని తీర్మానించారు.

## తనగాల పంచాయితీ ఉపఎన్నిక

కనగాల, అక్టోబరు 1

గుంటూరుజిల్లా తేలప్రోలు తాలూకా కనగాల పంచాయితీ 4 వ వార్డు ఉప ఎన్నికలో అభివృద్ధి కాముకులందరు బలపర్చిన అభ్యర్థి శ్రీ గుంటూరు భాస్కరరావుగారు 151 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

## అమలాపురం తాలూకా ఉపాధ్యాయుల సభ

అమలాపురం, అక్టోబరు 3

అమలాపురం తాలూకా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయసంఘ విస్తృతసమావేశం ఇక్కడ సెప్టెంబరు 28 వ తేదీన రాష్ట్ర ప్రెసిడెంట్ అధ్యక్షులు శ్రీ జొన్నపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది.

దేశంలో అదనంగా రు. 5 లు దుంజారు చేసినందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు. సరాసరి హోదా 20 కి తగ్గించాలని, కేంద్రం సూచించిన వేతనాలను 1956 ఏప్రిల్ నుండి అమలుపరచాలని కోరారు.

తూర్పుగోదావరిజిల్లా బోర్డుపాఠశాలోపాధ్యాయులకు టీచర్లకు జారీచేసిన 3 నెలల నోటీసులను ఉపసంహరించుకొని, ఉపాధ్యాయ వృత్తికి జీవితాలను ధారపోసి మరియేయితర వృత్తిగాని చేయలేని ఈ కుటుంబాలవారికి వృత్తి విరమణవరకు తగు రక్షణ కల్పించాలని కోరారు. జిల్లాబోర్డుకు సంబంధించిన ఉపాధ్యాయ సమస్యల గురించి స్వామలాఫీసరు వారి వద్దకు రాయబారం వెళ్ళాలని నిర్ణయించారు.

## తాడేపల్లిగూడెం తాలూకా ఉపాధ్యాయ సమావేశాలు

ఆదివిలోలను, అక్టోబరు 3

పశ్చిమగోదావరిజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషను సంఘ నాయకులు పిల్లా సుబ్బారావుగారు తాడేపల్లిగూడెం తాలూకాలోని నిడదవోలు, గణపవరం, పెంటపాడు, పిప్పర, ఉంగుటూరు ఉపాధ్యాయ సమావేశాలలో పాల్గొని ఫెడరేషను ద్వారా జరిపిన కార్యక్రమాలను సాధించిన విజయాలను వివరించారు.

దేశంలో అయిదు రూపాయలు పెంపుదలకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు. పాఠశాలలన్నిటిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని కోరారు.

## కొత్తగూడెం కాలరీ స్పోర్ట్స్ ఎన్నికలు

కొత్తగూడెం, అక్టోబరు 3

వింగ్ కేలరీ కాలరీస్ వర్క్స్ ఫీపుల్స్‌స్పోర్ట్స్ ఎన్నికలు జరిగినవి. శ్రీ బి. బి. సింగ్‌గారు కార్యదర్శిగా ఎన్నికైనారు.

వీరితో పాటేపల్లి శ్రీ కె. బి. ఆనందరావుగారు ఒకవోటు తేడాతో వోడిపోయారు.

కోశాధికారిగా శ్రీ యస్. గంగారాం, ఆడిటర్స్‌గా శ్రీ సూర్యనారాయణ, శ్రీ గణపతిరావుగార్లు ఎన్నికైనారు. 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సమావేశానికి కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ యల్. ఆర్. శర్మగారు అధ్యక్షత వహించారు.

## బొబ్బిలి కమ్యూనిస్టు పార్టీ సమావేశం

బొబ్బిలి, అక్టోబరు 3

బొబ్బిలి కమ్యూనిస్టుపార్టీ సమావేశం సెప్టెంబరు 28 తేదీన జరిగింది. భ్రాంచి కమిటీ యెన్నుకోబడింది. కార్యదర్శిగా శ్రీ కరహాటి ప్రసాదరావు ఎన్నికైనారు.

భ్రాంచి కమిటీ మరుసటిరోజు సమావేశమైతిని విస్తృత కార్యక్రమాన్ని నిర్ణయించింది. ముఖ్యంగా యువజన సంఘాలు స్థాపించాలని నిర్ణయించింది.

# సంక్షిప్తవార్తలు

బందరు పట్టణంలోని పడిపోయిన రాజులు శ్రీ కొడాలి వెంకట చలపతిరావుగారి అధ్యక్షతను సమావేశమై తమ సంఘానికి కావలసిన నిబంధనలు తయారు చేయడానికి, రిజిస్టరు చేయించడానికి అయిదుగురు సభ్యులతో ఒకకమిటీని ఎన్నుకొన్నారు.

* * *

నెల్లూరుజిల్లా కావలి తాలూకా పోతాలు గ్రామంలో సెప్టెంబరు 30వ తేదీ హరిజన సేవకసంఘం అధ్వర్యాన హరిజన దినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో ఆటలు పోటీలు, తరువాత శ్రీ ఏ. నరసుపట్టాభిరామిరెడ్డిగారి అధ్యక్షతన సభ జర

# దేశ స్వాతంత్ర ఆర్థికాభివృద్ధికి సంభవిస్తున్న ప్రమాదం

## ద్వితీయ ప్రణాళికను ఎదుర్కొంటున్న సంక్షోభంపై కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం హెచ్చరిక

మద్రాస్, అక్టోబరు 5

అమెరికా అన్నులకోసం అర్రులు చాస్తూ వానిపై ఆధారపడుతూండటంవల్ల స్వతంత్రంగా మనదేశం పొందవలసిన అభివృద్ధికి ప్రమాదం ఏర్పడుతున్నదనీ, ఈ ప్రమాదానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి తగు చర్యలు తీసుకోవాలనీ, కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కేంద్ర సెక్రటేరియట్ సభ్యులు ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

నేటి కార్యవర్గ సమావేశంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికను సంబంధించిన సంక్షోభంపై శ్రీ బి. టి. రణదివే నివేదిక సమర్పించారు. అందులో ఆయన ఈ విధంగా తెలియజేశారు.

"భారత ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని విధానాల వలన మనదేశ ఆర్థిక స్వయంస్థ స్వతంత్ర అభివృద్ధికి ఈ నాడు నిజంగా ప్రమాదం ఏర్పడింది. అక్కడొక ప్రాజెక్టు ఇక్కడొక ప్రాజెక్టు నిర్మాణం తదితరాలోచడం అనుకున్నదానికన్నా ఎక్కువ ఖర్చు అవుతున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికను చూస్తే అందులో అనేక విషయాలు బయటపడుతున్నాయి. మన దేశం ఏమి చేయాలో ఏమి చేయకూడదో అనేవే వరుసలో నిర్దేశించి వున్నది. దీని అర్థం ఏమిటో వేరే చెప్పనవసరం లేదు. అమెరికా పెట్టుబడిదారులు, ప్రపంచ బ్యాంకు యిచ్చే రుణాలపై ఆధారపడినట్లయితే భారతప్రభుత్వం అంతరంతర స్వతంత్ర అభివృద్ధి పథానికి అడ్డంకులు యిక్కడ తప్పని పరిస్థితులు ఏర్పడతాయి. ఇందువలన మన ప్రజల జీవన ప్రమాణాలు ఉద్యోగావకాశాలు పడిపోతాయి.

నేటి ద్రవ్యమారకపరిస్థితి సంక్షోభానికి ప్రధానకారణాలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని కొన్నిలక్ష్యాలకు పోమలిస్టు దేశాల సహాయంతో పూర్తిచేయడానికి ఎంతవరకు అవకాశాలున్నాయో భారత ప్రభుత్వం తరచిచూడక పోవడం చాలా ముఖ్యంగా గమనించవలసినవిషయం. పోమలిస్టు దేశాల సహాయం విషయంలో అనుసరించిన ద్రవ్యమారకం సమస్య ఉత్పన్నమవడానికా!

అంతేకాదు సోమలిస్టు దేశాల మనకు ఏవైనా సహాయం యివ్వనంగీకరించినప్పుడు భారత ప్రభుత్వ ఆర్థిక, ద్రవ్య విధానాలకు సంబంధించినంతవరకు జాడ ఎట్టి మరకలు పెట్టకపోవడం, ఎంతమాత్రం జోక్యం చేసుకోక పోవడం కూడా గమనించదగ్గ విషయం.

అటువంటి సమయంలో సోషలిస్టు దేశాలనుండి సహాయం తీసుకోవలసిన అవసరాల వ్రాసే ఎత్తక పోవడానికి కారణం ఏమిటి?

దీనికి మన దేశంలోను, కేంద్ర ప్రభుత్వంలోను గల కొన్ని అభివృద్ధి నిరోధక వర్గాలే ప్రధాన కారణం.

అంతేకాదు - ప్రస్తుత స్థితిలో ప్రత్యామ్నాయవనరుల సంగతి కూడా చాలా ముఖ్యమైనవిషయం. ఇందులో ఒకటి: చట్టా వ్యాపారస్థులు విపరీతంగా నిల్వ చేసిన పండి, బంగారాలు వినియోగించే సమస్య. వీటి నిలువ ప్రస్తుత ధరలలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలుంటుంది. రెండవది: పెద్దమొత్తాలు బ్యాంకుల జాతీయకరణ సమస్య. వీటి నిధులను ప్రణాళికా బద్ధమైన దేశ అభివృద్ధికి, ప్రభుత్వ రంగానికీ, పైవేటు రంగానికీ కూడా వినియోగించాలి.

ఆసియా, తూర్పు ఆసియా ప్రాంతాల స్థితిగతుల గురించి బాండుంగ్ నిర్ణయాల ఆర్థిక ఉపసంఘంవారి నివేదికనుబట్టి చూస్తే ఈ ప్రాంతాలకుగల విదేశ ద్రవ్యమారకంలో గణనీయమైన భాగం కీలక యంత్రాలకుగాను విలాస వస్తువుల దిగుమతికి, వాడకం వస్తువులకు వినియోగపరచినట్లు తేలుతోంది.

ఉదాహరణకు 1956 57 లో మన ప్రణాళికలో అనుమతించిన దాని కంటెమించి 24 కోట్ల రూపాయల విలువగల విద్యుచ్ఛక్తి సామగ్రి, చెప్పులు, చాకులు, వాడకం ఇనుప సామగ్రుల దిగుమతికి వినియోగించారు. అదేవిధంగా పండ్లు, కూరగాయలు మొదలైన వాటికోసం 20 కోట్లరూపాయల విలువ ద్రవ్యమారకం వారించుకు పోయింది. విలాస వస్తువుల దిగుమతికి, విలాస వస్తువుల తయారీకి కావలసిన ముడిసరుకుల దిగుమతికి కూడా గణనీయంగా విదేశ ద్రవ్య మారకం వినియోగపర్చారు. ప్రణాళికలో అవకాశం యివ్వకపోయినా పైవేటు రంగంలో కీలక యంత్రాలకు మరికొంత విదేశ ద్రవ్యమారకాన్ని ఖర్చు చేశారు.

ఈ అన్నికారణాల వలన ప్రభుత్వ రంగానికి కావలసిన సామగ్రుల దిగుమతి సమస్య వచ్చేసరికి విదేశ ద్రవ్య మారకం సరిపోనిస్థితి ఏర్పడింది. చివరకు తగిలిన దెబ్బ మనకే అంటే ప్రభుత్వ రంగానికి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను కమ్యూనిస్టుపార్టీ హర్షించింది. దేశాన్ని పారిశ్రామికవంతం చెయ్యడానికి, ప్రభుత్వ రంగంలో ఉక్కు యంత్రాల నిర్మాణం తదితర ముఖ్య కీలక పరిశ్రమలను ప్రారంభించడానికి ద్వితీయ ప్రణాళిక అవకాశం కల్పించినందున దీనిని మేము బలపరిచాము.

కాని నేటి పరిస్థితిచూస్తే ద్వితీయ ప్రణాళికలోని నాల్గయిదు ముఖ్య కీలక పరిశ్రమల మాత్రమే పూర్తి అయ్యేటట్లు కన్పిస్తున్నాయి. మిగిలిన ముఖ్యకీలక పరిశ్రమలను పూర్తిగా వదలివేశారు. లేక ద్వితీయ ప్రణాళిక కాలంలో ఎప్పుడో పూర్తి చేస్తామంటున్నారు.

ఈ వదలివేసిన ముఖ్య కీలక పరిశ్రమలకయ్యే వ్యయం యిప్పటి ధరల ప్రకారం మహా అయితే రు. 200 కోట్లు వుంటుంది. విదేశ ద్రవ్య మారకంలో చూస్తే యింకా తక్కువ వుంటుంది. భారత ప్రభుత్వం విదేశ ద్రవ్యమారకాన్ని పెచ్చించడంలో యింకా సమంజసమైన విధానాలను అవలంబించి వుంటేనూ, సోమలిస్టు దేశాల సహాయాన్ని అపేక్షించి వుంటేనూ యీ కీలక పరిశ్రమల స్థాపనకు అవసరమైన వనరులను సంపాదించడం సాధ్యమై వుండేది. ప్రభుత్వం యీ విధంగా విరమించిన పరిశ్రమలలో భారీ యంత్ర నిర్మాణకేంద్రం, సైకిళ్లు, ఎరువుల ఫ్యాక్టరీ అభివృద్ధి, ఉక్కునుకరిగించే మరొక ఫ్యాక్టరీ, సేలంలో ఒక అల్యూమినియం ఉత్పత్తి కేంద్రం, అస్సాం నూనెశుద్ధి కర్మాగారనిర్మాణం మొదలైనవి వున్నాయి.

ఈపరిశ్రమలకువిడనాడుకోడానికి దారితీసిన తమ మూల విధానాలను భారత ప్రభుత్వం - మూడ్చుకొని బదులు పరిగ్గా ఎత్తవైతే మన దేశ పారిశ్రామికాభివృద్ధిని కంటగించుకుంటూ వచ్చారో, ఎవరైతే మనదేశ స్వతంత్ర ఆర్థికపురోభివృద్ధికి అడ్డుగానిలబడ్డారో వారివైపే ప్రజల చూపులోంది. ఈ సందర్భంలో శ్రీ వెంకట్రాజీ దేశాయి పర్యటన చాలా ముఖ్యంగా గమనించదగిన విషయం. దీనిని కూడా దృష్టిలో వుంచుకొని ప్రణాళిక సమస్యలను పరిశీలించాలి."

విశ్వావసు నామ సంవత్సర
చాంద్రమాన భాద్రపదమాసం
బహుళ పంచమి మ. 12 - 43
పుష్యమి తె. 4 - 52

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (ఆధ్యక్షులు),
కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి;
ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున
కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.

## ఇండొనేషియా సేనల దాడి

### తిరుగుబాటుదార్లపై

జకార్తా, అక్టోబరు 5

తెరపక మదుకగా మిగిలివున్న తిరుగుబాటు దార్లను తుదముట్టించేందుకై సుమత్రా, సెలిబస్ ద్వీపాల్లో కొత్తగా ఇండొనేషియా ప్రభుత్వ సైన్యాలు దిగుతున్నాయి.

తిరుగుబాటుదార్లు కొండ ప్రాంతాల్లో చాటు చేసుకుని ఒక వెబ్బతీసి పారిపోతూ గెరిల్లా పోరాటం సాగిస్తున్నారు.

ఇంకా అనేక వేలమంది తిరుగుబాటుదార్లకు స్థానికంగావున్న ఉత్తర సెలిబస్‌పై ప్రభుత్వ విమాన దళాలు సరికొత్తదాడులు నల్పుతున్నాయి. తిరుగుబాటుదార్లను తుదముట్టించేందుకై పదాతిదళాలు, సాయుధ సైన్యాలు పశ్చిమ సుమత్రాలోని పర్వత ప్రాంతాలపైకి పెద్ద ఎత్తున చొచ్చుకు పోతున్నాయి.

గెరిల్లా పోరాటాన్ని ఏళ్ళకొద్దీ సడపగలమని తిరుగుబాటుదార్లు ప్రకటిస్తున్నారు. దీర్ఘకాల పోరాటంవల్ల ఇండొనేషియా ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది కాబట్టి, అప్పటికైనా ప్రభుత్వం తమకు లొంగిరావా అని వీరి దిలాసా అట.

## అమెరికాపై రసెల్ విమర్శ

లండన్, అక్టోబరు 3

వైజ్ఞానికపరమైనవుల అమెరికా విధానం ప్రపంచశాంతికి విధానంపట్ల ఫుందని ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రసెల్ నేడిక్కడ జరిగిన ఒక టెలివిజన్ కార్యక్రమంలో ప్రకటించారు.

మానవజాతి మనుగడకు, సర్వ విజ్ఞానానికి గల అవకాశాలు నేడు సరిసమానంగావున్నాయని రసెల్ అన్నారు.

అణ్వాయుధ బహిష్కరణకు అమెరికా, బ్రిటన్, తదితర అట్లాంటిక్ కూటమి దేశాలు నిజాయితీగా కృషి చేస్తే, సోవియట్ రష్యా తప్పని సరిగా కలిసి రాకలదనే విశ్వాసం తనకుందని రసెల్ అన్నారు.

పశ్చిమ దేశాల విధానాలు సోవియట్ యూనియన్‌కు భయకారణ మయ్యాయని, అందుకే ఆ దేశం పశ్చిమదేశాల ఎదల శత్రుభావం వహిస్తున్నదని ఆయన అన్నారు. అయితే పశ్చిమ దేశాలు గనుక ఆయుధ విస్తరణచేస్తే, సోవియట్ భయకారణాలు తొలగిపోతాయని రసెల్ తెలియజేశారు.

పశ్చిమదేశాలు తెగేవరకు కాదు లాగితే ఎక్కడో ఒకచోట బోర్డ పడవలసి వస్తుంది. పరస్పర అనుమానాలు తొలగిపోతే వివిధ దేశాలమధ్య శాంతియుత సహజీవనం, పరస్పర సహకారం సాధ్యమవుతుందని రసెల్ అన్నారు.

---

800 మంది ఫలాంగిస్టులను ఎరక్కోనిపోయారని ఆ సంస్థ వాయదేలు ప్రకటిస్తున్నారు.

# నెల్లూరు విద్యార్థుల సమ్మెను బలపరచండి

## రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శిప్రకటన

గుంటూరు, అక్టోబరు 6

నెల్లూరు కళాశాల విద్యార్థుల సమ్మెను బలపరచవలసిందిగా ఆంధ్ర విద్యార్థులను కోరుతూ రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావుగారు కిందటన చేస్తున్నారు.

నెల్లూరు కళాశాలలో ఆంధ్రదేశంలో ఏ కళాశాలలోను జరుగుతుంటే జీతాలు పెంచుతూ ఉత్తరువు చేస్తున్నారు. ఈ కారణం చాలదన్నట్టు ఈ సంవత్సరం కళాశాల కమిటీ జీతాలను పెంచింది. ఈ పెంచడానికి విశ్వవిద్యాలయ అనుమతి పొందామని కళాశాల కమిటీ సమర్థించుకొనజూస్తోంది.

ఈచర్య చాలా అక్రమమని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ భావిస్తోంది. విద్యార్థుల చదువులు చెడకుండా కళాశాల కమిటీవారు యీ సంవత్సరం అదనంగా పెంచిన జీతాలను తగ్గించాలని కోరుతున్నది.

ఈవిషయంలో విశ్వవిద్యాలయాధికారులు వెంటనే కదిలి నెల్లూరు కళాశాలలో యీ సంవత్సరంలో పెంచిన జీతాలను రద్దుచేయించవలసిందిగా ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తోంది.

నెల్లూరు కళాశాల విద్యార్థులు సాగిస్తున్న న్యాయమైన ఈ సమ్మెను బలపర్చవలసిందిగా ఆంధ్రదేశంలోని వివిధ కళాశాల యూనియన్లను, వివిధ విద్యార్థి సంఘాలను, యావదాంధ్ర విద్యార్థులను, విద్యార్థినీలోకమును కోరుతూంది.

## అక్టోబరు 7 న మిల్లర్ల హర్తాల్

బందరు, అక్టోబరు 5

ఆంధ్రలోని బియ్యం నిల్వల్ని కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంవల్ల రాష్ట్రంలో బియ్యం ధరలు చుక్కలంటుతున్నాయని, కాబట్టి యిందుకు నిరసనగా అక్టోబరు 7 న హర్తాల్ జరపాలని నేడిక్కడ సమావేశమైన బందరులోనివివిధవర్తక సంస్థలు నిర్ణయించుకున్నాయి.

ఈ సమావేశం స్థానిక మిల్లర్ల సంఘం ఆధ్వర్యాన జరిగింది. ప్రజలకు బియ్యాన్ని సరసరాలు ధరలకు సప్లయి చేయాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు.

---

సింగరూపూడి యేయక, కాన్సిలర్లు వీధులు ఊడ్చారు.

# బడుగు దేశాలకు సహాయం అవసరం

## అంతర్జాతీయ ద్రవ్యనిధి గవర్నర్ల సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాల ప్రపంచంలోని బడుగుదేశాలకు సహాయ పడాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రసంగిస్తూ విజ్ఞప్తిచేశారు.

అలా సహాయం పడటంవలన అభివృద్ధిచెందిన దేశాలవారికి ప్రయోజనం వున్నదనికూడా ఆయనన్నారు.

ఇక్కడదరగుతున్న అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ వైశాన్సు కార్పొరేషన్ల పంయుక్త వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నెహ్రూ ప్రసంగించారు.

ఆ సమావేశంలో పాల్గొనేందుకు భారతదేశానికి అనుమతించిన ప్రతినిధులకు శ్రీ నెహ్రూ స్వాగతమిచ్చారు. ప్రతినిధులు తమ తమ దేశాలకు సంబంధించిన ఆర్థిక, ద్రవ్య విధానాలనుచర్చించేటప్పుడు ఆసియాలోనూ, వెనుకబడివున్న తదితర దేశాల్లోనూ కోటానుకోట్ల ప్రజలు ఇంకా అలాగేవెనుకబడివుండడానికి సిద్ధంగా లేరని, తామువూడాసుఖప్రదమైనజీవనాన్ని వాంఛించుతున్నారన్న విషయాన్ని దృష్టిలో వుంచుకోవడం అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ దేశాల ప్రజలకు సౌఖ్యప్రదమైన జీవనం కావాలంటే అది ఏదో మంత్రంవలన సాధ్యపడేదికాదు. వారు కష్టించి పనిచేయవలసివుంది. అయితే వారు ముందుకు పోగిపోవడానికి బడుగుదేశాలుకూడా సహాయం అవసరమవుతుంది.

సాధ్యంకానిలక్ష్యాలతో భారతదేశ ద్వితీయ పంచవర్షప్రణాళిక రూపొందించబడిందని స్వదేశంలోనూ, విదేశాల్లోనూ కొంతమందినుండి వస్తున్న విమర్శలను శ్రీ నెహ్రూ పూర్తిగా నిరాకరించారు. భారతదేశానికిగల వనరులదృష్ట్యా ప్రణాళిక లక్ష్యాలు పెద్దగా వుందవన్నుగాని, భారత ప్రజల అవసరాలదృష్ట్యాయూత్రం ఆ లక్ష్యాలు ఏమాత్రం హెచ్చుతగ్గుదనాన ఆయన స్పష్టంచేశారు.

### మూడువందల సంవత్సరాల క్రిందటి పరిస్థితి

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ప్రతినిధుల నుద్దేశించి యింకా ఇలా అన్నారు:

ఇప్పటికరకూ మీరు యూరప్, అమెరికాల్లోనే సమావేశమవుతూ వచ్చారు. ఆ దేశాల ప్రభావమే సహజంగా మీపై పడుతూ వుంటుంది. అందువలన మార్పుకోసం ఈసారి మీ సమావేశాన్ని యిక్కడ జరుపుకోవడం చాలా బాగుంది. ఆసియా జాతీయవనరాన్ని, దానికి సంబంధించిన యితర విషయాలను మీరు ఈసారి కొంతవరకు అర్థం చేసుకోగలరు.

అయితే ఆసియా అంతా ఒకే విధంగావున్న కూటమి అని చేసుకుంటున్నట్లు మీరుభావించకూడదు. ఆసియా దేశాలమధ్య తేడాలు వున్నాయి. పశ్చిమాసియాకు కొన్ని సమస్యలున్నాయి. తూర్పు ఆసియాలో నేడు ఉద్రిక్తపరిస్థితి, యుద్ధప్రమాదపరిస్థితి వుంది. ఈవిధంగా ఆసియాలోని వివిధ దేశాలకు సంబంధించిన విషయాల్లో తేడాలున్నప్పటికీ, మొత్తంమీద నేడు ఒక రకమైన వైశిష్ట్య వెల్లువతో ఆసియా తాండవ మాడుతున్నది. ఆ విషయాన్ని ప్రతినిధులతమ దృష్టిలోకి తీసుకోవాలి.

ఈసహకారమూడువందలసంవత్సరాల క్రిందటే జరిగివుంటే తక్కిన ప్రపంచానికంటే భారతదేశం అనేక రంగాల్లో సాంకేతిక పరంగాకూడా ముందున్నదని మీరు తెలుసుకోగలిగేవారు. అప్పుడు పశ్చిమ దేశాలవారు భారతదేశం వచ్చారు. ఎందుకల్లనంటే ఆనాడు భారతదేశం కేవలం ముడి వస్తువులకేగాక పారిశ్రామికవస్తువులనుకూడా ఉత్పత్తిచేస్తూ వుండేది. 19 వ శతాబ్దం ఆఖరువరకూ భారతదేశంకూడా పారిశ్రామికవస్తువులను బాగా ఉత్పత్తిచేయగలదేశంగా పరిగణించబడింది.

అయితే ఈలోపున ఏదో జరిగింది. బహుశా అది ఆసియా పారిపాటేగాకచ్చు. ఆసియా పురోగమనం ఆగిపోయింది. ఇంకా అప్పటినుండి అభివృద్ధిలేదు. పశ్చిమ యూరప్‌లోని దేశాలు, అమెరికా ముందుకు సాగిపోయాయి. ఆ దేశాలు పారిశ్రామిక విప్లవాలను సాధించుకొన్నాయి. అనేక మార్పులు వచ్చాయి. త్వరత్వరగా అభివృద్ధిచెందాయి. ఆసియా దేశాలు మాత్రం వెనుకబడిపోయాయి.

## సైప్రస్ గ్రామాలపై బ్రిటిష్ సైనికులదాడి

నికోసియా, అక్టోబరు 5

సైప్రస్‌కు ఆగ్నేయంగావున్న అమియాస్‌టోస్ ప్రాంతంపై బ్రిటిష్ సైనికులు నేడు పెద్ద ఎత్తున దాడి జరిపారు.

సైప్రస్‌విప్లవకారులకు, సైన్యానికి మధ్యజరిగిన పోరాటంలోఇద్దరు గ్రీకు జాతీయులు గాయపడ్డారు. రగుడు బ్రిటిష్ సైనికులకుకూడా గాయాలు తగిలాయి. సైనికులను తీసుకు వెళ్తున్న కాలుగు వ్యానులపై విప్లవకారులు బాంబులు విసిరారు.

సైప్రస్ జాతిని భిన్నాభిన్నం చేయజూసినకై బ్రిటన్ పన్నిన దుష్ట పథకానికి వ్యతిరేకంగా సాగుతున్న జాతీయోద్యమాన్ని వెన్నుపోటు పొడవడానికే బ్రిటిష్‌వారి ముమ్మర చర్యలకు దిగారు.

బ్రిటన్ పథకాన్ని వ్యతిరేకించవలసిందని నిన్న జాతీయ కాయకుడు మకారియోస్ చేసిన విజ్ఞప్తిపై నేడు గవర్నర్ ఫుట్ వ్యాఖ్యానిస్తూ, "హింసాకాండకుపయోగించేవారు మన మొదటి ధర్మం" అని ఒక "హితోపదేశం" చేశారు.

మకారియోస్ పిలుపును సైప్రస్ జాతి యావత్తూ మహానందంతో స్వీకరించారని నేటిరాత్రి ఒక టెలివిజన్ మకారియోస్‌కి పంపిన సందేశంలో తెలియజేశారు. తమ సర్వప్రాణాలను ఒడ్డడానికి సైప్రస్ ప్రజలు సంసిద్ధులై వున్నారని చెప్పారు.

# దక్షిణ ఆహార మండలం విఫలత

## ఇందుకు బాధ్యత కేంద్రప్రభుత్వానిదేనని కేరళ ఆహారమంత్రి శ్రీ కె. సి. జార్జి వెల్లడి

తిరువనంతపురం, అక్టోబరు 6

బియ్యం విషయంలో ఏర్పాటు చేయబడిన దక్షిణ మండలం ఆచరణలో విఫలమైనదనీ, దీనికి బాధ్యత భారత ప్రభుత్వానిదేనని కేరళ ఆహారమంత్రి శ్రీ కె. సి. జార్జి ఇటీవల ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ జార్జి యిలా వివరించారు:

బియ్యం విషయంలో దక్షిణ మండలం మిగులు ప్రాంతమని కేంద్ర ప్రభుత్వం అంటోంది. కాని ఇది వాస్తవంకాదు.

కేరళకు రోజుకు ఉన్నుల బియ్యం బయటనుండి తెచ్చుకోవలసిన అవసరంవుంది. అలాగే మద్రాసుకు లక్షాయాభైవేల టన్నులు, మైసూరుకు యాభైవేల టన్నులు బయటనుండి అవసరమవుతుంది. ఈ విధంగా దక్షిణమండలంలో ఈ మూడు రాష్ట్రాలకు మొత్తంమీద కోటి లక్షల టన్నుల బియ్యం కొరత వుంటుంది. పోతే ఆంధ్రలో అదనపు లక్షల టన్నుల బియ్యం మాత్రమే మిగులు వుంటుంది. ఈవిధంగా మొత్తంమీద దక్షిణ మండలానికే మూడు లక్షల టన్నుల కొరత అవుతుంది. పరిస్థితి ఇలా వుండగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర నుండి మూడు లక్షలటన్నులను సేకరించి ఇతరరాష్ట్రాలకు తీసుకొనివెళుతున్నది. ఈవిధంగా దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటుచేసిన ప్రయోజనమే లేకుండా కేంద్రప్రభుత్వమే చేస్తున్నది.

అత్యవసరవస్తువుల చట్టంక్రింద ప్రభుత్వం ఆంధ్రలోని నెల్లూరు, గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాలలో బియ్యం ధరను నిర్ణయించింది. కాని నాకు తెలిసి సంతవరకూ ఆ ధరకు ఆ జిల్లాల్లో ఎవ్వరికీ బియ్యం అమ్మకాలు జరగడంలేదు.

ఆహార సమస్య పరిష్కారం విషయంలో కేంద్రంనైతిక ఏమాత్రం సహకారంగాలేదు. ఆంధ్రనుండి కేరళకు బియ్యాన్ని తాను సేకరించి పెట్టగల స్థితిలో లేనని కేంద్ర ఆహార మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ చెప్పినకే తన నిస్సహాయతను వెల్లడించారు. ఆంధ్రలో ధాన్యం బాగాపండే ఈ అయిదు జిల్లాలను మినహాయించి యితర జిల్లాలనుండి కేరళ ప్రభుత్వం బియ్యాన్ని బహిరంగ మార్కెట్లలో కొనుగోలు చేసుకోవలని ఆయన సలహా యిచ్చారు.

### బియ్యం వాగ్దాన అపేక్ష

ఈ సందర్భంలోనే మరొక విషయాన్నికూడా మీకు నేను తెలియపరచదలచాను. ఆంధ్రలో బియ్యాన్ని కొనడానికి కేరళనుండి కొంతమంది వర్తకులు వెళ్ళారు. తాము కేరళకు పంపించిన మూడువాగన్ల బియ్యాన్ని కేంద్రప్రభుత్వ అధికారులు ఆపివేసినట్లు నాకు వారిదగ్గరనుండి కొన్ని గ్రామాలు వచ్చాయి. ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు జరపడం చింది.

ఇంతజరిగినా కేరళలో ఆహార పరిస్థితి మరికొన్ని యితర రాష్ట్రాల్లో వున్నంత అధ్వాన్నంగా లేదు. ఇతర రాష్ట్రాలంటే కేరళలో బియ్యం ధరలు తక్కువగా వున్నాయని చెప్పడానికి కూడా నేను సంతోషపడుతున్నాను. ఆహార పరిస్థితిని చక్కపరచగలవనే విశ్వాసంతోనే రాష్ట్ర ప్రభుత్వం వుంది.

ది ఆంధ్రా రబ్బర్ వర్క్స్
లిమిటెడ్.
రింగ్‌రోడ్ - గుంటూరు.
(లిక్విడేషన్లో)
సెక్షన్ 485 (1) క్రింద లిక్విడేటర్ నియామకపు నోటీసు.
యం. రామచంద్రరావు, చంద్రమౌళినగర్, గుంటూరు అనువారు నేను పై కంపెనీకి లిక్విడేటరుగా, శ్రీ యం. వి. కృష్ణారావుగారి మృతితర్వాత ఏర్పడిన ఖాళీలో నియమింపబడినానని యీ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
యం. రామచంద్రరావు,
లిక్విడేటర్,
గుంటూరు, 8-10-58.

# పాటవపరీక్షల నిలుపుదలపై భారత-రష్యా తీర్మానాలు

## ఐరాస రాజకీయ కమిటీలో చర్చకువచ్చే సూచన

ఐరాస, అక్టోబరు 5

అణ్వాయుధ పాటవ పరీక్షలను వెంటనే నిలుపుచేయవలసిందని కోరుతూ సోవియట్, భారత ప్రతినిధులు నేడు ఐరాసకు రెండు ముసాయిదా తీర్మానాలను సమర్పించారు.

మొదటి భారత ప్రతినిధివర్గంవారి తీర్మానాన్ని ప్రచురించారు. ఆ వెంటనే సోవియట్ తీర్మానం ప్రచురించారు. "అణ్వాయుధ సంపత్తిగల దేశాలవారు పరస్పరం తమ ఒప్పందాన్ని పదుచుకోకపోతే సంతమలోతాము సంప్రతింపులు మొదలు పెట్టాలని" సోవియట్ తీర్మానంలో వుంది.

అణ్వాయుధ పాటవ పరీక్షల విరమణ విషయంలో జెనీవాలో అక్టోబరు 31 న చర్చలు జరగనున్నాయి. కనుక ఆ సందర్భంలో ఏదో ఒక ఒప్పందానికి రావచ్చునని, ఈలోగా అంతా పాటవ పరీక్షలను విరమించాలని భారత తీర్మానంలో ఉంది.

ఈ రెండు తీర్మానాలూ ఈవారమే ఐరాస రాజకీయ కమిటీలో చర్చకు వస్తాయి.

ఈ రాజకీయ కమిటీ బుధవారం నాడు సమావేశమవుతున్నది.

నిరాయుధీకరణ, అణ్వాయుధ పాటవపరీక్షల విరమణ సమస్యను చర్చించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉభయులూకూడా రాజకీయ కమిటీలో కోరగలరని అనుకొంటున్నారు.

కాగా జెనీవాచర్చలు మొదలయేలోగా అణ్వాయుధ పాటవపరీక్షలపై చర్చజరగడం అమెరికా బ్రిటన్లకిష్టంలేదని పశ్చిమవర్గాల వారంటున్నారు.

## కుట్టనాడు విద్యార్థుల సమస్య

తిరువనంతపురం, అక్టోబరు 5

కుట్టనాడులో అణా ఆందోళన చేసిన విద్యార్థులందరికీ నేడు జారీ అయినకు దైన శ్రీకృష్ణమీనన్ ఒక విజ్ఞప్తి చేస్తూ సంప్రతింపులకు భంగం కలిగించే ఎట్టిచర్యకూ పాల్పడవద్దని కోరారు.

ప్రభుత్వం తమ కోర్కెల నన్నింటినీ తీర్చలేదు కనుక తాము తిరిగి ఉద్యమం ప్రారంభించవలసివస్తుందని పేర్కొంటూ ఈ విద్యార్థి కార్యాచరణ సమితివారు ఇటీవల ఒక తీర్మానం చేశారు. దాన్ని పురస్కరించుకొని ఆ కార్యాచరణ కమిటీ కన్వీనరు శ్రీ కృష్ణమీనన్ నేడొక ప్రకటనచేస్తూ ఇలా పేర్కొన్నారు:

నేను ముఖ్యమంత్రి శ్రీ సంబూర్తి పాట్సీ, రవాణా మంత్రి శ్రీ థామస్‌నూ కలుసుకున్నాను. అణా సౌకర్యం విద్యార్థులందరికీ ఇవ్వాలనీ, కేసులు ఉపసంహరించాలనీ, న్యాయ విచారణ జరిపించాలనీ, విద్యార్థులంతా సీజన్ టిక్కెట్లు కొనుక్కొనడానికి మారుగా వారికి గుర్తుకార్డుల నివ్వాలనీ కోరాను. రవాణామంత్రి గుర్తుకార్డులివ్వడానికి ఒప్పుకొన్నారు. మిగతా సమస్యలనుకూడా ఆలోచిస్తామన్నారు.